AV NEWS 24x7 అన్నీ వాస్తవాలే

TGTEL 26/A4521

# నేటి తరం

తెలుగు దినపత్రిక అన్నీ వాస్తవాలే


తెలంగాణలోని అన్ని జిల్లాలో
రిపోర్టర్స్ కావలెను
జర్నలిస్టుగా నాకు అవకాశం ఎవరైనా ఇస్తే బాగుండు.. అనుకునేవారికి, ఈ అవకాశంమీకు నేటితరం ఇస్తుంది..
విలేఖరిగా చేయాలనే ఆసక్తిగల అభ్యర్థులు మాత్రమే మీ వివరాలు పంపగలరు.
.వరంగల్ .హనుమకొండ .హైదరాబాద్ .భద్రాద్రి కొత్తగూడెం . మంచిర్యాల . మహబూబాబాద్ . మహబూబ్ నగర్ . ములుగు .జనగామ .జయశంకర్ భూపాలపల్లి .నల్గొండ .నాగర్ కర్నూల్ .నారాయణపేట జిల్లా .పెద్దపల్లి .అదిలాబాద్ .కరీంనగర్ .కామారెడ్డి .కొమరం భీం ఆసిఫాబాద్ .ఖమ్మం .జగిత్యాల .మెదక్ .మేడ్చల్ మల్కాజ్గిరి .యాదాద్రి భువనగిరి .రంగారెడ్డి జిల్లా .రాజన్న సిరిసిల్ల
9832 788 706
8074 671 575
1.ఆధార్ కాపీ, 2.పాన్ ఫోటో సైజ్ ఫోటో
వాట్సాప్ చేయగలరు

గురువారం జూలై 30, 2026 | సంపుటి :04 | సంచిక : 05

Hyderabad,,karimnagar,khammam,Nalgonda,Nizamabad, Warangal,Mahabubnagar,Rangareddy,Medak,Adilabad

సంపాదకులు : బొమ్మ అమరేందర్ | పేజీలు : 08 | వెల -6-

Follow : www.netitharam.com



# ఎవరికి మైలేజీ..ఎవరికి డ్యామేజీ!!

## కరువు కాంగ్రెస్‌ను డ్యామేజ్ చేసిందా?

- కాంగ్రెస్‌లో అంతర్యుద్ధం మైలేజీ లేకుండా చేస్తుందా?
- వచ్చే ఎన్నికల్లో అధికారం మాదే అన్న బిజేపి పరిస్థితి ఎలా వుంది?
- మైలేజీ, డ్యామేజీకి మధ్య ఊగిసలాడుతోందా?
- బిఆర్ఎస్‌కు మైలేజీ పెరిగినట్లు కనిపిస్తుందా?
- కరువు విషయంలో కాంగ్రెస్ మీద పై చేయి సాదించినట్లు కనిపిస్తోందా?
- బిజేపి, కాంగ్రెస్‌లు సమాదానాలు చెప్పుకునే పరిస్దితి వచ్చిందా?
- బిఆర్ఎస్ పారాటాలు బాగానే మైలేజీని తెచ్చిపెడుతున్నాయా?




తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్. దేశమంతా జెన్‌జీ ఉద్యమాల గురించి మాట్లాడుకుంటుంటే తెలంగాణ మాత్రం వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ గెలుస్తుందన్న చర్చ మాత్రం జోరుగా సాగుతోంది. పాలక, ప్రతిపక్షపార్టీలు పదే పదే ఏర్పాటు చేసుకుంటున్న సభలు, సమావేశాల మూలంగా ఏ పార్టీకి మైలేజీ పెరిగింది? ఏ పార్టీకి మైలేజీ తగ్గిందన్న దానిపై రకరకాల వాదనలు వినిపిస్తున్నాయి. ఓ వైపు కరువు పరిస్థితులు అన్ని పార్టీలను కుదిపేస్తున్నాయి. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటై 30 నెలలు గడుస్తున్నాయి. పార్టీలో కొంత మంది నాయకులు పదవుల కోసం ఎదురుచూస్తున్నారు. పదవుల్లో వున్న కొంత మంది నాయకులు అపవాదులు ఎదుర్కొంటున్నారు. నాయకుల మధ్య సఖ్యత లేదన్న మాటలు మాట్లాడుకుంటున్నారు. సిఎం. రేవంత్ రెడ్డికి, మంత్రులకు మధ్య దూరం మరింత పెరుగుతుందన్న లెక్కలు కొంత మంది చెబుతున్నారు. పైకి కనిపించింనంత సఖ్యత సిఎం. రేవంత్‌రెడ్డి, మంత్రుల మధ్య లేదని, ఎమ్మెల్యేలకు సైతం మంత్రులు అప్పాయింట్ మెంట్లు ఇవ్వడం లేదన్న చర్చలు కూడా కొనసాగుతున్నాయి. ఇదిలా వుంటే మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాత్రం నిత్యం వార్తలో నిలుస్తున్నారు. మొన్నటి వరకు ఆయనకు మంత్రి పదవి రావడం లేదన్న విషయాలు ఎక్కువగా మాట్లాడుకునేవారు. కాని ఇప్పుడు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఈ మధ్య చేసిన కామెంట్లు కాంగ్రెస్ పార్టీని కుదిపేస్తున్నాయి. ఎమ్మెల్యే మందుల సామేల్ వర్గం, కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి వర్గంగా విడిపోయినట్లు కూడాకనిపిస్తోంది. ఓ వైపు ఎమ్మెల్యేలిద్దరూ ఒకరినొకరు విమర్శలు చేసుకుంటున్నారు. నాయకులు, కార్తకర్తలు గొడవలకు దిగుతున్నారు. మధ్యలో వచ్చిన వారి పెత్తనం ఎక్కువైందని రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలున్నాయి. కాంగ్రెస్‌ను వదిలి, బిజేపిలోచేరి తిరిగి వచ్చింది రాజగోపాల్‌రెడ్డి అంటూ మందుల సామేల్ అంటున్నారు. ఇదిలా వుంటే మందుల సామేల్‌కు నేనే అదిష్టానంతో మాట్లాడి టికెట్ ఇప్పించానని రాజగోపాల్‌రెడ్డి అంటున్నారు. అంతే కాకుండా దగ్గరుండి తానే గెలిపించానని కూడా అన్నారు. దాంతో మందుల సామెల్ స్పందిస్తూ తాను ఎవరి దయాదాక్షిణ్యాలతో టికెట్ తెచ్చుకోలేదన్నారు. ఎవరో ప్రచారం చేస్తే గెలవలేదన్నారు. అయితే గతంలో సిఎం. రేవంత్‌రెడ్డి ఇదే విషయంలో మందుల సామెల్‌కు నేనే దగ్గరుండి టికెట్ ఇప్పించానని చెప్పారు. పైగా మందల సామెల్ దగ్గర రూపాయి లేకున్నా ఆయనను గెలిపించుకున్నామన్నారు. ఇలా రకరకాల వాదనలు వినిపిస్తున్న తరుణంలో గతంలో రాజగోపాల్‌రెడ్డి, మందుల సామెల్ మధ్య జరిగిన ఫోన్ సంబాషణలు వైరల్‌గా మారుతున్నాయి. తాను తిరుపతి మెట్ల మీద వుండి చెబుతున్నాను..నీకు టికెట్ గ్యారెంటీ..గెలుపు గ్యారెంటీ..దగ్గరుండి గెలిపిస్తానని మందుల సామేల్‌కు రాజగోపాల్ రెడ్డి చెప్పిన రికార్డింగులు చక్కర్లు కొడుతున్నాయి. పైగా మందుల సామేల్ స్వయంగా ఓ యూట్యూబ్ చానల్‌కు రాజగోపాల్ వల్లనే టికెట్ వచ్చిందని, ఆయన దయ వల్లనే గెలిచానని కూడా చెప్పుకోవడం జరిగింది. కాంగ్రెస్‌లో ఒక రకంగా కల్లోలం మొదలైందనే చెప్పాలి. ఇలాంటి లుకలుకలకంటే ముందు తెలంగాణలో కరువు పరిస్థితులపై పెద్దఎత్తున రచ్చ జరిగింది. ఓ వైపు ఎల్‌నినో వస్తుందని, కరువు రానున్నదని ఆరు నెలల ముందు నుంచే నిపుణులు హెచ్చరించారు. కాని ప్రభుత్వం పట్టించుకోలేదని ప్రతిపక్ష బిఆర్ఎస్ పదే పదే చెబుతూ వచ్చింది. ఆఖరుకు వానా కాలం మొదలైనా వాన కురవకపోవడంతో ప్రభుత్వం మీద ఒత్తిడి పెరిగిపోయింది. ఈ సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ నుంచి నీళ్ల ఎత్తిపోయాలని, కన్నె పల్లి పంపులు ఆన్ చేయాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తూ వచ్చింది. అయితే గోదావరిలో నీళ్లే లేవని సిఎం. రేవంత్‌రెడ్డి ఒకసారి ప్రకటించారు. తర్వాత నీళ్లు మేడిగడ్డ దగ్గర ఆపితే బ్యారేజే కొట్టుకుపోతుందన్నారు. మూడు బ్యారేజీలలో నీళ్లు ఆపితే ఆ మూడు కొట్టుకుపోతాయని సిఎం. రేవంత్ అన్నారు. దాని వల్ల భద్రాచలం మునిగిపోతుందని, పక్కనే వున్న 41 గ్రామలు నీట మునుగుతాయన్నారు. అదే సమయంలో ఎన్‌డిఎసి చెప్పిన ప్రకారం నడుకుంటామన్నారు. ఎన్‌డియేసి అనేక సూచనలు చేసిందని గుర్తు చేశారు. ఆఖరుకు ఎన్డీయేఎసి నీళ్లు ఇవ్వాలా? వద్దా? అనేది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయమే అని ఎన్డీయేసి తేల్చి చెప్పింది. దాంతో కాంగ్రెస్‌కు డ్యామేజీ అయ్యిందనే చెప్పాలి. ఇప్పటికే రైతు బంధు, ఇతర ఆరు గ్యారెంటీలపై ప్రజల్లో వున్న ఆగ్రహం మరింత తోడయ్యేలా వుంది. ఇక బిఆర్ఎస్ విషయంలో కొంత మెరుగైనే పరిస్థితి కనిపిస్తున్నట్లుంది. ముఖ్యంగా రైతు పక్షపాతి అంటే బిఆర్ఎస్ అనే పేరును నిలుపుకోవాలని పడిన తాపత్రయం ఫలితం ఇస్తున్నట్లే కనిపిస్తోంది. గత ఎన్నికల్లో కాళేశ్వరం కూలిందన్న కాంగ్రెస్ మాటలను నమ్మిన ప్రజలు ఇప్పుడు మేడిగడ్డ కూలినా ఫరావా లేదు నీళ్లు కావాలిన కోవడం మొదలు పెట్టారు. మేడిగడ్డ కూలితే తాను శాశ్వతంగా రాజకీయాలనుంచి తప్పుకుంటానని హరీష్‌రావు సవాలు విసిరారు. రోజుకు 13 టిఎంసిల నీళ్లు వెళ్లినా కూలని మేడిగడ్డ రెండు మూడు టిఎంసిల నీళ్లు ఆపితే కూలుతుందా? అని ఎదురు ప్రశ్నిస్తూ వచ్చారు. పైగా మూడేళ్ల నుంచి రిపేర్లు చేయకుండా ఎందుక వదిలేశారంటూ బిఆర్ఎస్ ఎదురుదాడి చేసింది. కరువును ఎలా అధిగమించాలన్నదానికన్నా, కాంగ్రెస్ రాజకీయ స్వలాభం కోసమే ఆలోచిస్తుందని బిఆర్ఎస్ ఎదురుదాడి చేయడం మొదలు పెట్టింది. దానికి తోడు రోజూ లక్ష క్యూసెక్కుల నీళ్లు కిందికి వెళు_న్నాయి. తెలంగాణ పొలాలు ఎండుతుంటే, ఆంధ్రాకు వెళ్లిన నీళ్లతో ఏపి ప్రాజెక్టులు నిండుతున్నాయని బిఆర్ఎస్ ప్రచారం చేసింది. దాంతో ఇక తప్పదన్నట్లు ప్రభుత్వం ముందు దేవాదుల పంపులు, తర్వాత ఇతర పంపులు ఆన్‌చేయాల్సి వచ్చింది. దాంతో బిఆర్ఎస్ కొంత మైలేజీ సాధించింది. ఇక వచ్చే ఎన్నికల్లో మేమే అధికారంలోకి వచ్చేదని పదే పదే చెప్పిన బిజేపి ఒక్కసారి కుదుపు గురైందనే చెప్పాలి. దేశ వ్యాప్తంగా సాగిన జెన్‌జీ ఉద్యమ ప్రభావం బిజేపి మీద బాగానే పడేలా వుంది. పైగా తెలంగాణ కరువుపై బిజేపి కనీస స్పందన లేకపోయే సరికి గ్రామీణ ప్రజలు బిజేపిని ఆదరిస్తారా? లేదా? అన్న అనుమానం మొదలైంది. ఏది ఏమైనా కరువొచ్చి, కాంగ్రెస్‌ను, జెన్‌జీ ఉద్యమం బిజేపిని డ్యామేజ్ చేశాయన్నది నిజం. ఈ రెండు పార్టీల మధ్య బిఆర్ఎస్ ఎంతో కొంత మైలేజీపొందనేది కూడా వాస్తవం.

## ఉష్ణోగ్రతలు

| | కనిష్ట | గరిష్ట |
|---|---|---|
| Hyderabad | ~21 °C | ~30°C |
| Warangal | ~22 °C | ~33 °C |
| Karimnagar | ~22 °C | ~33 °C |
| Rangareddy | ~23 °C | ~31 °C |
| Khammam | ~23 °C | ~30 °C |
| Mahabubnagar | ~21 °C | ~29 °C |
| Nalgonda | ~22 °C | ~31 °C |
| Nizamabad | ~22 °C | ~30 °C |

## కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ నెక్ / రిటైల్–

| Hyderabad | |
|---|---|
| Per piece: ₹ | 6.50 |
| Per 100 pieces: ₹ | 650 |
| Per dozen: ₹ | 78 - 90 |

| warangal | |
|---|---|
| Per piece: ₹ | 6.50 |
| Per 100 pieces: ₹ | 650 |
| Per dozen: ₹ | 78 - 90 |

# ఎప్పటికీ వారికి క్షమాపణ చెప్పను - రాహుల్ గాంధీ

ఇంటర్నెట్ డెస్క్:
దిల్లీలో ఇటీవల విద్యార్థులపై జరిగిన దాడికి కేంద్ర హోంశాఖ మంత్రి కారణమని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆ శాఖను నిర్వహిస్తున్న అమిత్ షాపై చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా, విద్యార్థులపై జరిగిన దాడులపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన ఆయన..



లోక్‌సభలో మాట్లాడేందుకు తనకు అవకాశం ఇవ్వలేదన్నారు. తాను మాట్లాడేందుకు ప్రయత్నించిన ప్రతిసారి మైక్‌ను కట్ చేశారని అన్నారు.
"విద్యార్థులపై దాడికి అమిత్ షా బాధ్యులని మాత్రమే చెప్పాను. మాట్లాడే అవకాశం ఇస్తే కదా క్షమాపణ చెప్పే అవకాశం వస్తుంది. అయినా.. ఎప్పటికీ భాజపా, ఆర్ఎస్ఎస్‌కు క్షమాపణ చెప్పను. దేశానికి ఉపయుక్తమైన అంశాలపై మాట్లాడడం విపక్ష నేతగా నా హక్కు. కేంద్రాన్ని ప్రశ్నిస్తే విద్యార్థులపై దారుణంగా దాడి చేశారు. పెల్లెట్ తగిలి ఓ యువకుడు కన్ను కోల్పోవాల్సి వచ్చింది. ముళ్ల లాఠీలతో మహిళలు, మైనర్లపై దాడులు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలతోనే దిల్లీ పోలీసులు దాడులకు పాల్పడ్డారు. బాధిత విద్యార్థులకు న్యాయం జరగాలి. హోంశాఖ మంత్రిపై చర్యలు తీసుకోవాలని ప్రధానికి విజ్ఞప్తి చేస్తున్నా" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

## తెలంగాణలో భారీగా పోలీసు ఉద్యోగాల భర్తీ..
## 7,437 పోస్టులకు నోటిఫికేషన్లు


3లో..

## తెలంగాణ ప్రాజెక్టులకు భారీ ఊరట
## పర్యావరణ అనుమతులు చెల్లుబాటు

◆ సుప్రీంకోర్టులో ఉపశమనం

న్యూఢిల్లీ,జూలై29
తెలంగాణలోని పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, గౌరవెల్లి



రిజర్వాయర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టు భారీ ఉపశమనం కల్పించింది. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ 2021లో జారీ చేసిన ఆఫీస్ మెమోరాండంను సుప్రీంకోర్టు



## సర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొనండి

» కాంగ్రెస్ బిఎల్‌ఎలకు భట్టి ఆదేశం

న్యూఢిల్లీ,జూలై29 :
ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియను కాంగ్రెస్ బీఎల్‌ఏలు వేగవంతం చేయాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేసేందుకు యాక్షన్ ఎ÷-లాన్ సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎలక్షన్‌పై జిల్లా ఇన్‌చార్జ్, జిల్లా పీసీసీలతో చర్చించి ముగ్గురు సభ్యులతో ప్యానల్ ఏర్పాటు చేసి నివేదిక అందించాల్సి ఉంటుందని తెలిపారు. పౌరులుగా హక్కు ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని సూచించారు. బీఎల్‌ఏలు బాగా పనిచేస్తున్నారని అభినందించారు. ఏఐసీసీ కార్యాలయంలో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

3 లో

# హైదరాబాద్ ట్రాఫిక్‌కు చెక్.

## రూ. 368 కోట్లతో భారీ ఫ్లైఓవర్లకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్



- నాగార్జున సర్కిల్‌లో కొత్త ఫ్లైఓవర్.
- టీవీ9 జంక్షన్‌లో స్టీల్ ఫ్లైఓవర్.
- కొత్త అండర్‌పాస్‌కు ఆమోదం.
- జీఓ 736 జారీ.
- హెచ్-సిటీ ప్రాజెక్ట్‌లో భాగం.
- ఈపీసీ విధానంలో నిర్మాణం.
- రద్దీ తగ్గించడమే లక్ష్యం.
- పనులు త్వరలో ప్రారంభం.



హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు సీఎం రేవంత్ ప్రభుత్వం మరో కీలక అడుగు ముందుకు వేసింది. నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాలైన నాగార్జున సర్కిల్, టీవీ9 జంక్షన్లలో నూతన ఫ్లైఓవర్ల నిర్మాణానికి ప్రభుత్వం అధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

**రూ. 368 కోట్లతో పరిపాలనా అనుమతులు**

హైదరాబాద్ నగరంలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా చేపడుతున్న హెచ్-సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ ఫ్లైఓవర్ల నిర్మాణం చేపట్టనున్నారు. నాగార్జున సర్కిల్, టీవీ9 జంక్షన్లలో ఫ్లైఓవర్లు,అండర్‌పాస్‌ల నిర్మాణానికి ప్రభుత్వం తాజాగా రూ. 368 కోట్లతో పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ జీఓ 736ను జారీ చేసింది.

3 లో



3 లో

## యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

- వాడీవేడీ చర్చ అనంతరం మూజువాణి ఓటుతో ఆమోదం
- విపక్షాల సవరణలను తిరస్కరించిన ప్రభుత్వం
- పార్లమెంటరీ వ్యవహారాలపై రాహుల్‌కు అవగాహన లేదన్న జితేంద్ర సింగ్
- బిల్లు ఆమోదంతో లోక్‌సభ నేటికి వాయిదా

న్యూఢిల్లీ,జూలై29 :
వాడీవేడీ చర్చలు..విమర్శలు ప్రతివిమర్శలు, ఆక్షేపణల మధ్య పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. చర్చల అనంతరం బిల్లును మూజువాణి ఓటుతో సభ ఆమోదించింది. బిల్లులో మార్పులు చేయాలంటూ విపక్షాలు ప్రతిపాదించిన సవరణలను ప్రభుత్వం తిరస్కరించింది. పశ్నపత్రాల లీకేజీ, పరీక్షల్లో అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ఈ బిల్లులో నిబంధనలు పొందుపరిచారు.



## పులుల సంరక్షణ మన బాధ్యత

» భూమ్మీద జీవించే హక్కు సమస్త జీవరాశులది
» అంతర్జాతీయ పులుల దినోత్సవ కార్యక్రమంలో మంత్రి సురేఖ

హైదరాబాద్,జూలై29 :
పులుల సంరక్షణ పట్ల సమాజంలోని అన్ని వర్గాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ఈ భూమి కేవలం మనుషుల ఆవాసం మాత్రమే కాదని, సమస్త జీవరాశుల ఉమ్మడి నివాసం అని గుర్తించి ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని కోరారు. అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించు కుని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా దూలపల్లిలోని తెలంగాణ స్టేట్ ఫారెస్ట్ అకాడమీలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను మంత్రి పరిశీలించారుమిగతాద్ది 3 లో



## వైభవంగా అంబర్ పేట మహాంకాళి బోనాలు

» ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయండి
» ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు

హైదరాబాద్,జూలై29 :
అంబర్‌పేట్ మహాంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల ఏర్పాట్లపై ప్రభుత్వ సలహాదారు వి. హనుమంత రావు బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్షా మిగతాద్ది 3 లో



## బిజెపి ప్రాపకం కోసం కెటిఆర్ పాట్లు

» ఢిల్లీ పర్యటన మతలబు ముమ్మాటికీ అదే
» ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ ఆరోపణ

హైదరాబాద్,జూలై29:
కేంద్ర మంత్రులను కలుస్తున్నాననే పేరుతో బీజేపీతో కెటిఆర్ రాయబారం నడుపుతున్నట్లు కనిపిస్తోందని ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ ఆరోపించారు.

## బంగాళాఖాతంలో మునిగిపోయిన వారు చేసే వ్యాఖ్యలు

- ఎల్‌నినోతో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లిస్తున్నాం
- హైడ్రాపై కెటిఆర్ వ్యాఖ్యలకు మంత్రి తుమ్మల కౌంటర్



హైదరాబాద్,జూలై29 :
హైడ్రాపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. బంగాళాఖాతంలో మునిగిపోయిన వాళ్లే హైడ్రాను బంగాళాఖాతంలో వేస్తామంటే అర్థం లేదంటూ సెటైర్ విసిరారు. వర్షాకాలం వచ్చినా ఇప్పటికీ 30 శాతం లోటు వర్ష పాతం నమోదైందని తెలిపారు. 150 ఏళ్ల నుంచి చూడని ప్రకృతి వైపరీత్యం వచ్చిందన్నారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్‌లో కూడా తీవ్ర ఎల్‌నినో ప్రభావం ఉంటుందని చెప్పుకొచ్చారు. ప్రకృతి వైపరీత్యాన్ని గ్రామగ్రామాన ప్రజలకు తెలియజేస్తున్నామని తెలిపారు.

3 లో

## వాయుగుండప్రభావంతో విస్తారంగా వర్షాలు

ఉత్తర తెలంగాణలో జోరు వానలతో పొంగుతున్న వాగులు


03

హైదరాబాద్,జూలై29 :
తీవ్ర వాయుగుండం ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, నదులు, చెరువులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పంటలు నీటమునిగాయి. పలు చోట్ల వరద ఉధృతికి రహదారులు కొట్టుకుపోయాయి. దీంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

## కాళేశ్వరంపై కెటిఆర్ మాటలు సిగ్గుచేటు

» వారి హయాంలోనే కట్టడం..కూలడం చూశాం
» దీనిపై ఇంకా సమర్థించుకోవడం సిగ్గుచేటు
» ఎన్‌డీఎస్‌ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నాం
» మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ


3లో..

న్యూఢిల్లీ,జూలై29 :
కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. నాణ్యత లోపాలతోనే కాళేశ్వరం కట్టారని అన్నారు. వారి హయాంలోనే కట్టడం, కూలడం రెండూ జరిగాయని అన్నారు. దీనిపై ఇంకా సమర్థించుకునే చర్యలు సిగ్గుచేటని అన్నారు. వారు సరిగా కట్టి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదని మండిపడ్డారు.

## లైంగిక వేధింపుల కేసు..
## ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డికి రిమాండ్


3లో..

హైదరాబాద్:
ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి కి ఉప్పరపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ఆగస్ట్ 11 వరకు ఆయనకు రిమాండ్ విధిస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసింది. దీంతో పోలీసులు ఆయన్ను చంచల్‌గూడ జైలుకు తరలించారు. బుధవారం ఉదయం సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం ఉదయ్‌ను పోలీసులు అశోక్‌నగర్ తీసుకెళ్లారు. ఆయన ఉంటున్న గదిని అత్తాపూర్ సీఐ సీతయ్య పరిశీలించారు. అనంతరం వైద్యపరీక్షలు నిర్వహించి కోర్టులో హాజరుపరిచారు. మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపుల కేసులో ఉదయ్ కృష్ణారెడ్డిని మంగళవారం రాత్రి హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

**కేసు నేపథ్యమిదీ..**

ఈ నెల 18న తనపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు కర్ణాటకకు చెందిన మహిళా ట్రైనీ ఐపీఎస్ ఇచ్చిన ఫిర్యాదుతో అత్తాపూర్ పోలీసులు ఉదయ్ కృష్ణారెడ్డిపై కేసు నమోదు చేశారు. డీసీపీ లావణ్యానాయక్ జాదవ్ ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ జ్యోత్స్న దర్యాప్తు చేపట్టారు.

# పులుల సంరక్షణ మన బాధ్యత

రెండోవపేజీ తరువాయి

పులుల సంరక్షణకు సంబంధించిన లఘు చిత్రాన్ని మంత్రి వీక్షించారు. కార్యక్రమంలో అటవీదళాల ప్రధాన సంరక్షణాధికారి వినయ్ కుమార్, కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ దండా రాజిరెడ్డి, పిసిసిఎఫ్ (డెవలప్ మెంట్) రత్నాకర్ జౌహరి, సిసిఎఫ్ టిజిఎస్ఎఫ్ఎ డైరక్టర్ ప్రియాంక వర్గీస్, సిసిఎఫ్ ఎన్ క్షితిజ, టైగర్ సెల్ రీసర్చ్ సైంటిస్ట్ అయాన్ సాధు, అమ్రాబాద్ ఫీల్డ్ డైరెక్టర్ ప్రసాద్, కవాల్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ శాంతారాం పలువురు అటవీశాఖ అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ సభను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి సంవత్సరం జూలై 29న ప్రపంచ పులుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. పులుల సంరక్షణ ప్రాధాన్యతపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంపొందించేందుకు 2010లో రష్యాలోని సెయింట్ పీటర్స్ బర్గ్ లో ప్రారంభమైన ఈ కార్యక్రమం నేడు ప్రకృతి పరిరక్షణకు ఒక గొప్ప వేదికగా నిలిచిందన్నారు. పులి అటవీ సంపదకు ప్రతీక అని, పులిని పరిరక్షించడమంటే అడవిని, పర్యావరణాన్ని, జీవవైవిధ్యాన్ని, భావితరాల భవిష్యత్తును పరిరక్షించడమేనని అన్నారు. వేట, అడవుల నరికివేత, అక్రమ రవాణా వంటి కారణాలతో వాటి సంఖ్య తీవ్రంగా తగ్గిపోయిందని మంత్రి సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని మార్చేందుకు నాటి ప్రధాని ఇందిరా గాంధి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 1972లో వన్యప్రాణి సంరక్షణ చట్టాన్ని, 1973లో 'ప్రాజెక్ట్ టైగర్' ను ప్రారంభించి దేశవ్యాప్తంగా పులుల సంరక్షణకు బలమైన చర్యలు చేపట్టిందని వివరించారు. ఈ చర్యల ఫలితంగానే నేడు భారతదేశం ప్రపంచ పులుల సంరక్షణలో అగ్రగామిగా నిలిచిందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ప్రపంచంలోని మొత్తం పులుల్లో సుమారు 75 శాతం పులులు భారతదేశంలోనే ఉన్నాయని, దేశంలో ప్రస్తుతం 58 టైగర్ రిజర్వులు విజయవంతంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్రానికి కూడా ఈ విషయంలో విశిష్టమైన స్థానం ఉందని మంత్రి అన్నారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వులు దేశంలోనే ప్రాముఖ్యత కలిగిన పులుల అభయారణ్యాలుగా గుర్తింపు పొందాయని మంత్రి తెలిపారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్లో నీటి వనరుల అభివృద్ధి, వాటి ఆవాసాల మెరుగుదల, ఆధునిక రక్షణ చర్యల వల్ల పులుల సంఖ్య గణనీయంగా పెరిగిందని మంత్రి స్పష్టం చేశారు. కవ్వాల్ టైగర్ రిజర్వు లో పులుల సంఖ్యను వృద్ధి చేసేందుకు టైగర్ రీఇంట్రడక్షన్ ను చేపట్టినట్లు మంత్రి సురేఖ తెలిపారు. ఇందులో భాగంగా కవ్వాల్ టైగర్ రిజర్వ్ ను మహారాష్ట్రలోని తడోబా టైగర్ రిజర్వ్తో అనుసంధానించి పులుల సహజ సంచారానికి అనుకూల పరిస్థితులు కల్పించినట్లు వివరించారు. దీంతోపాటు ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడం వంటి కార్యక్రమాలను అటవీ శాఖ అమలు చేస్తున్నదని మంత్రి తెలిపారు. అడవులను కాపాడుకుందామని, వన్యప్రాణులను సంరక్షిద్దామని, భావితరాలకు పచ్చని తెలంగాణను అందిద్దామని ఈ సందర్భంగా మంత్రి సురేఖ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా పులుల సంరక్షణకు అటవీ శాఖతో పాటు, ప్రతి పౌరుడు బాధ్యత తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ గారు పిలుపునిచ్చారు. ఫారెస్ట్ అకాడమిలో శిక్షణ పొందుతున్న మహారాష్ట్ర, ఒడిశా, మధ్యప్రదేశ్, కేరళ రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులను ఉద్దేశించి 'అటవీ సంపదను పరిరక్షించడంలో నిబద్ధత, నిజాయితీ, సేవాభావంతో పనిచేసి భావి తరాలకు పచ్చని తెలంగాణను అందించాలి' అని మంత్రి దిశా నిర్దేశర చేశారు. అటవీ సంపద, వన్య ప్రాణుల సంరక్షణలో విశేష కృషి చేసిన పలువురు అటవీ శాఖ ఉద్యోగులకు ప్రశాంస పత్రం తో పాటు, నగదు బహుమతిని మంత్రి సురేఖ అందించారు. అదే విధంగా అంతర్జాతీయ పులుల సంరక్షణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన చిత్రాలేఖన పోటీలో గెలిచిన విద్యార్థులకు మంత్రి సురేఖ ప్రశంసా పత్రాలు, బహుమతులు అందించారు.

# కాళేశ్వరంపై కెటిఆర్ మాటలు సిగ్గుచేటు

రెండోవపేజీ తరువాయి

బ్యారేజీలో 2..3 టీఎంసీలు నిల్వ చేయమంటే 10 టీఎంసీలు ఎందుకు స్టోర్ చేశారని ప్రశ్నించారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతులకు నీళ్లు ఇచ్చేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుంటామని స్పష్టం చేశారు. ఎన్డీఎస్ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిపుణుల సాయంతో వీలైనంత త్వరగా బ్యారేజీ మరమ్మతు పనులు పూర్తి చేస్తామన్నారు. కాళేశ్వరంపై అంతర్జాతీయ నిపుణులతో, ఎన్డీఎస్ఏ అధికారులతో చర్చిస్తున్నామని మంత్రి ఉత్తమ్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. మూడు బ్యారేజ్లను టెస్టింగ్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఐఐటీ బాంబే, ఆఫ్రో ఇండియాతో రిహాబిలిటేషన్ డిజైన్స్ వర్క్ పూర్తి చేస్తామని వెల్లడించారు. వీలైనంత త్వరగా మరమ్మతులు చేపడతామని తెలిపారు. రైతులకు నీళ్లు ఇవ్వడానికి తాము అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. కాళేశ్వరాన్ని కేసీఆర్ ప్రభుత్వం సరిగ్గా కడితే ఈ సమస్య వచ్చేది కాదని మంత్రి ఉత్తమ్ అన్నారు. కాళేశ్వరం కూలిపోవడానికి ప్రధాన కారణం నాసిరకం డిజైన్, నాసిరకం నిర్మాణమేనని వెల్లడించారు. మాజీ మంత్రి కేటీఆర్ కంటే తెలివైన మేధావులు తమకు సలహాలు ఇస్తున్నారని చెప్పారు. కాళేశ్వరంపై ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. తమకు ఎలాంటి రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. గేట్లు ఎత్తిపెట్టి ఫ్రీ ఎ÷-లోగా ఉండాలనే విషయాన్ని ఎన్డీఎస్ఏ అధికారులు స్పష్టం చేశారని అన్నారు. కాపర్ డ్యాం కట్టాలా, వద్దా అని ఎన్డీఎస్ఏ అధికారుల సలహా ప్రకారమే నడుచుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరంపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) సమావేశం ఈనెల 31వ తేదీన నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీడబ్ల్యూసీ, తెలంగాణ ప్రభుత్వంతో ఈ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. కాళేశ్వరంపై ఎలా ముందుకెళ్లాలనే విషయంపై ఈ సమావేశంలో చర్చిస్తామని అన్నారు. ఎన్డీఎస్ఏ అధికారులు లిఖితపూర్వకంగా ఇచ్చే సూచనల ప్రకారం ముందుకెళ్తామని స్పష్టం చేశారు. హైడ్రాపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి దగ్గర ఉన్న శాఖనని.. వారే దానిపై నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. హైడ్రాపై ముఖ్యమంత్రి మాట్లాడిన తర్వాత తాను మాట్లాడటం సబబు కాదని చెప్పుకొచ్చారు. మున్సిపల్ శాఖ సీఎం పరిధిలోనే ఉందని, ఆయనే నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు.

## సర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొనండి

రెండోవపేజీ తరువాయి

సర్పై రివ్యూ చేశామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. 36 వేల మంది బీఎల్ఏలను నియమించినట్లు చెప్పారు. 50-60 శాతం ఈ పక్రియ పూర్తయిందని వెల్లడించారు. రెండు, మూడు రోజుల్లో 100 శాతం పూర్తవుతుందని వివరించారు. అర్హతగల ఓటర్ల ఓటు హక్కు కాపాడటం తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈసారి ÷ూఎఖీ పక్రియ దురుద్దేశంతో జరుగుతుందని చెప్పారు. ఓట్లను కాపాడే ఉద్దేశంతో ఈ సమావేశంలో చర్చించామని తెలిపారు. సంస్థాగత బలోపేతం, పార్టీ ప్రభుత్వ సమన్వయంపై మాట్లాడామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా, ఢిల్లీ ఇందిరా భవన్లో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , సీతక్క , సీడబ్ల్యూసీ సభ్యులు మంత్రి దామోదర్ రాజానర్సింహ, వంశీచంద్ పాల్గొన్నారు. ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. తెలంగాణలో ఎస్ఐఆర్ పక్రియ, పార్టీ - ప్రభుత్వం మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంపై ప్రధానంగా చర్చించారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఏర్పాటు చేసిన కోఆర్డినేషన్ కమిటీ పనితీరు, ఇప్పటివరకు తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ కార్యక్రమాల సమన్వయం, ప్రజలకు చేరువ చేసే కార్యాచరణపై మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, సంస్థాగత బలోపేతం, రాజకీయ పరిస్థితులపై కూడా సమావేశంలో చర్చించినట్లు సమాచారం.

## లైంగిక వేధింపుల కేసు.. ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డికి రిమాండ్

రెండోవపేజీ తరువాయి

జాతీయ పోలీసు అకాడమీలో బాధితురాలి నుంచి వాంగ్మూలం సేకరించారు. ఆమెకు వైద్యపరీక్షలు నిర్వహించగా మెడ, గొంతు నులిమినట్లు ఆనవాళ్లు.. చెంప భాగంలో కమిలిన గాయాలు, ఎడమ కాలిపై దెబ్బలున్నట్లు నివేదికలో పేర్కొన్నారు.

నిందితుడికి పోలీసులు నోటీసులిచ్చేందుకు హైదరాబాద్లోని రెండు చిరునామాల్లో ప్రయత్నించగా దొరకలేదు. దీంతో 4 బృందాలను ఏర్పాటు చేసినట్లు రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. ఉదయ్కృష్ణారెడ్డి ఒంగోలులో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు సోమవారం రాత్రి అక్కడికి చేరుకున్నారు. అక్కడి నుంచి కర్ణాటకకు ప్రయాణమైనట్లు గుర్తించి మరో బృందం అక్కడకు వెళ్లింది. మరో రెండు బృందాలు సాంకేతిక ఆధారాలతో గాలింపు చేపట్టాయి. ఈక్రమంలో మంగళవారం మిర్యాలగూడ సమీపంలో ఉదయ్కృష్ణారెడ్డి ఉన్నట్లు గుర్తించారు. ఆయన వాహనాన్ని పోలీసులు అనుసరిస్తూ హైదరాబాద్కు చేరగానే అదుపులోకి తీసుకున్నారు.

## వాయుగుండప్రభావంతో విస్తారంగా వర్షాలు

రెండోవపేజీ తరువాయి

జలాశయాలు నిండి పోయి జలకళను సంతరించుకున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఎడతెగకుండా కురుస్తున్న వర్షాలతో భూపాలపల్లి జిల్లా తడిసిముద్దవుతోంది. తీవ్ర వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇవాళ, రేపు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఉత్తర, పశ్చిమ, ఈశాన్య తెలంగాణ జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని పేర్కొన్నారు. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసిన వాతావరణ శాఖ.. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. హైదరాబాద్లో ఆకాశం మేఘావృతమైన వాతావరణంతో పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.హనుమకొండ, జె.భూపాలపల్లి, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్, జనగాం, కామారెడ్డి, ఖమ్మం, కుమురం భీమ్, మేడ్చల్ మల్కాజ్గిరి, మహబూబాబాద్, మంచిర్యాల, మెదక్, ములుగు, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## తెలంగాణ ప్రాజెక్టులకు భారీ ఊరట పర్యావరణ అనుమతులు చెల్లుబాటు

రెండోవపేజీ తరువాయి

కొట్టివేసినా.. ఆ ఉత్తర్వు ఆధారంగా ఇప్పటికే మంజూరైన పర్యావరణ అనుమతులన్నీ పూర్తిగా చెల్లుబాటులోనే ఉంటాయని స్పష్టం చేసింది. ఈ తీర్పు భవిష్యత్తుకు మాత్రమే వర్తిస్తుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. దీంతో తెలంగాణలో కొనసాగుతున్న ఈ కీలక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ఎలాంటి చట్టపరమైన ఆటంకం ఉండదని స్పష్టత వచ్చింది. అదే సమయంలో భవిష్యత్తులో చేపట్టే కొత్త ప్రాజెక్టులకు ముందస్తు పర్యావరణ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని న్యాయస్థానం పేర్కొంది. కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా చట్టాలను భర్తీ చేయడం సాధ్యంకాదని వ్యాఖ్యానించిన ధర్మాసనం.. అత్యవసర పరిస్థితుల్లో మినహాయింపులు ఇవ్వాలంటే కేంద్రప్రభుత్వం చట్టబద్ధమైన నోటిఫికేషన్ జారీ చేయాల్సిందేనని సూచించింది. ఇప్పటికే పూర్తయిన లేదా నిర్మాణంలో ఉన్న కీలక ప్రాజెక్ట్ పనులకు ఎలాంటి అంతరాయం ఉండదని న్యాయస్థానం పేర్కొనడంతో తెలంగాణ ప్రభుత్వం, సాగునీటి ప్రాజెక్టులకు ఇది కీలక ఊరటనిచ్చిన తీర్పుగా భావిస్తున్నారు.

## తెలంగాణలో భారీగా పోలీసు ఉద్యోగాల భర్తీ.. 7,437 పోస్టులకు నోటిఫికేషన్లు

రెండోవపేజీ తరువాయి

తెలంగాణ పోలీసు శాఖలో భారీగా ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్లు విడుదల చేసింది. మొత్తం 7,437 ఉద్యోగాల భర్తీ చేయనున్నట్లు తెలంగాణ పోలీసు నియామక (స్త్రజూతీఎ) మండలి వెల్లడించింది. ఈ మేరకు నాలుగు నోటిఫికేషన్లను విడుదల చేసింది. సివిల్, ఏఆర్, స్పెషల్ పోలీసు, జైళ్లు, ఫైర్ విభాగాల్లో ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. కానిస్టేబుల్ (సివిల్) 3,697, కానిస్టేబుల్ (ఏఆర్) 1,052 పోస్టులు భర్తీ చేయనున్నారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్లో ఎస్సై 44, కానిస్టేబుల్ 1,380 పోస్టులున్నాయి. ఫైర్ విభాగంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ 39, ఫైర్ ఫైటర్ 751 పోస్టులు భర్తీ చేయనున్నారు. జైళ్ల శాఖలో 223 పోస్టులు భర్తీ చేయనున్నట్లు పోలీసు నియామక మండలి తెలిపింది. ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తామని.. దానికి సంబంధించిన తేదీలను త్వరలో వెల్లడిస్తామని పేర్కొంది. పూర్తి వివరాలకు అధికారిక వెబ్సైట్ స్త్రజూతీఎను సందర్శించాలని సూచించింది.

## హైదరాబాద్ ట్రాఫిక్‌కు చెక్.

రెండోవపేజీ తరువాయి

గతంలో ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 210 కోట్లుగా ఉండగా.. తాజాగా అది రూ. 368 కోట్లకు పెరిగింది. అదనంగా మరో రూ. 158 కోట్ల వ్యయం భార పడటంతో.. ప్రస్తుతానికి విప్రో జంక్షన్ గ్రేడ్ సెపరేటర్ నిర్మాణానికి ప్రభుత్వం తాత్కాలికంగా బ్రేక్ వేసింది.ఎన్ఎఫ్సీఎల్ జంక్షన్లో రూ. 147 కోట్ల వ్యయంతో రెండు లేన్ల ఫ్లైఓవర్ను నిర్మించనున్నారు. ముఖ్యంగా బంజారాహిల్స్ రోడ్ నెం. 3 నుంచి జీవీకే మాల్ వైపు వెళ్లే వాహనదారుల కోసం ఈ ప్రత్యేక ఫ్లైఓవర్ ఏర్పాటు చేయనున్నారు.

టీవీ9 జంక్షన్లో రూ. 221 కోట్ల వ్యయంతో భారీ ఎత్తున స్టీల్ ఫ్లైఓవర్, అండర్పాస్ నిర్మించనున్నారు. ముగ్ధ జంక్షన్ నుంచి ఎన్ఎఫ్సీఎల్ వరకు మూడు లేన్ల స్టీల్ ఫ్లైఓవర్ రానుంది. అలాగే ఎన్ఎఫ్సీఎల్ నుంచి శ్రీనగర్ కాలనీ వరకు రెండు లేన్ల అండర్పాస్ నిర్మాణానికి అనుమతి లభించింది. ఇక్కడ రద్దీని దృష్టిలో ఉంచుకొని కాంక్రీట్ ఫ్లైఓవర్ స్థానంలో అత్యాధునిక స్ట్రక్చరల్ స్టీల్ ఫ్లైఓవర్కు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

ఈపీసీ విధానంలో టెండర్లు పిలిచి త్వరగా పనులు ప్రారంభించాలని ప్రభుత్వాధికారులు ఆదేశించారు. భూసేకరణ, యుటిలిటీ షిఫ్టింగ్ (విద్యుత్, నీటి పైపుల మార్పిడి) పనులతో పాటు ప్రధాన నిర్మాణ పనులను సమాంతరంగా నిర్వహించి ప్రాజెక్టును వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## బంగాళాఖాతంలో మునిగిపోయిన వారు చేసే వ్యాఖ్యలు

రెండోవపేజీ తరువాయి

అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామన్నారు. రైతులు మెట్ట పంటలు వేస్తున్నారని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ వైపు ఎక్కువగా రైతులు మొగ్గుచూపుతున్నారని, ఇది మంచి శుభపరిణామమని అన్నారు. గాంధీ భవన్ను దేవాలయంగా భావించి నమ్మకంతో ప్రజలు సమస్యలు చెప్పుకోవడానికి వస్తున్నారన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపిస్తున్నామని తెలిపారు. ఏ పార్టీ నిర్వహించని ముఖాముఖిని కాంగ్రెస్ నిర్వహిస్తోందన్నారు. కలెక్టర్లతో మాట్లాడి సమస్యలను పరిష్కారం చేస్తున్నామని చెప్పారు. సంబంధిత శాఖ అధికారులకు పంపిస్తూ రిపోర్ట్ అడుగుతున్నామన్నారు. ముఖాముఖి నిర్వహిస్తున్న పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు.

## యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

రెండోవపేజీ తరువాయి

దేశవ్యాప్తంగా పోటీ పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచడం, అభ్యర్థుల ప్రయోజనాల ను కాపాడడమే బిల్లు లక్ష్యమని ప్రభుత్వం తెలిపింది. ఈ యాంటీ పేపర్ లీక్ బిల్లు ఆమోదం అనంతరం లోక్సభ సమావేశాలను స్పీకర్ ఓం బిర్లా గురువారానికి వాయిదా వేశారు. కాగా పేపర్ లీక్ కేసుల్లో దోషులకు పదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా ఈ బిల్లును రూపొందించారు. ఇదివరకు 3-5 ఏళ్ల జైలు శిక్ష, రూ.10లక్షల వరకు జరిమానా ఉండేది. అదే వ్యవస్థీకృత నేరాల్లో అయితే 5-10 ఏళ్ల జైలు శిక్ష, రూ.కోటి వరకు జరిమానా ఉంది. విపక్షాలు పలు సవరణలు కోరినప్పటికీ.. అవి వీగిపోయాయి. పేపర్ లీక్లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించి బిల్లులో నిబంధనలు రూపొందించామని తెలిపింది. ఈ బిల్లుపై చర్చలో భాగంగా ఆయా పార్టీల సభ్యులు మాట్లాడిన అనంతరం.. చివరగా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పార్లమెంటరీ వ్యవహారాలపై రాహుల్కు అవగాహన లేదని, ప్రభుత్వం ఎలా నడుస్తుందో ఆయనకు తెలియదని మండిపడ్డారు. 2024లో యాంటీ పేపర్ లీక్ చట్టం అమల్లోకి వచ్చినప్పటి నుంచి 52 ఎఫ్ఐఆర్లు నమోదయ్యాయని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీకైన వెంటనే ప్రభుత్వం వేగంగా స్పందించిందని, అనుభవాల నుంచి నేర్చుకునేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందనడానికి పేపర్ లీక్ నిరోధక సవరణ బిల్లు నిదర్శనమన్నారు. యాంటీ-పేపర్ లీక్ బిల్లుపై లోక్సభలో చర్చ జరగకుండా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. చర్చ మధ్యలో సంబంధం లేని అంశాలను ప్రస్తావిస్తూ.. అసలు విషయం నుంచి దృష్టిని మళ్లించడానికి ప్రయత్నిస్తున్నార న్నారు. విద్యార్థుల సంక్షేమం, భద్రత కోసమే ఈ బిల్లు తీసుకువచ్చినట్లు తెలిపారు. పరీక్షా విధానంపై ఏమైనా సూచనలు ఉంటే ఇవ్వాలని ప్రతిపక్షాలను కోరారు. సభలో మాట్లాడేటప్పుడు సభ్యతతో కూడిన భాషను ఉపయోగించాలని సూచించారు. రాహుల్, ప్రియాంక, అఖజలేశ్, గొగోయ్ తదితరులు బిల్లుపై మాట్లాడారు.

## వైభవంగా అంబర్ పేట మహంకాళి బోనాలు

రెండోవపేజీ తరువాయి

ఆగస్టు 9న అంబర్ పేట్ మహంకాళి ఆలయంలో అమ్మవారి బోనాలు జరగనున్నందున ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జిహెచ్ఎంసి, ట్రాన్స్ కో, పోలీస్, జలమండలి, వైద్యారోగ్యశాఖ, కల్చరల్ డిపార్ట్ మెంట్ లు సమన్వయంతో విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ బోనాలకు అధికసంఖ్యలో భక్తులు పాల్గొంటున్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ బోనాల ఉత్సవాలను తెలంగాణ ప్రజలు అత్యంత వైభవోపేతంగా జరుపుకుంటారని, తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఈ ఏడాది ఆషాఢ జాతర ఉత్సవాలు జూలై 16 నుంచి ఆగస్టు 13 వరకు జరుగుతున్నాయని అన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల పరిధిలోని దేవాలయాల్లో నిర్వహించే బోనాల ఉత్సవాలకు సౌకర్యాల కల్పనలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా నిర్వహించే ఘటోత్సవాలు, బోనాల సమర్పణ, సాక సమర్పణ, తొ÷-టటెల ఊరేగింపులు, పోతురాజుల వీరంగాలు, రంగం కార్యక్రమాలు, గావుపట్టడం, సాగనంపు వంటి సంప్రదాయ కార్యక్రమాలు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తాయన్నారు. ఆలయాల మౌలిక వసతుల మెరుగుదల, భక్తులకు సౌకర్యాల కల్పన, విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలు, సీసీ కెమెరాలు, క్యూలైన్లు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య నిర్వహణ, వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా భారీ రద్దీ ఉండే దేవాలయాల వద్ద ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళికలు, అదనపు బస్సులు, వైద్య బృందాలు, భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. వృద్ధుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవాదాయశాఖ పై, దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వం రూ.20 కోట్ల నిధులను కేటాయించినందుకు సీఎంకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో శాసనమండలి సభ్యులు బల్మూర్ వెంకట్, బిసి సంక్షేమశాఖ కమిషనర్ బాలమాయదేవి, ఎస్ పిడిసిఎల్ ఎం.డి.జితేష్ వి.పాటిల్,సమాచార,పౌర సంబంధాలశాఖ అడిషనల్ డైరెక్టర్ డి.ఎస్. జగన్, జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్, వాటర్ వర్క్స్ జిఎం, ఆర్ టిసి ఇడి, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్, ఆలయ కమిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై కెటిఆర్ మాటలు సిగ్గుచేటు

రెండోవపేజీ తరువాయి

కెటిఆర్ ఢిల్లీ పర్యటనపై వెంకట్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కేటీఆర్కు ఢిల్లీలో అసలేం పనుందని ప్రశ్నించిన ఆయన.. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య పొత్తు కోసమే ఢిల్లీలో చర్చలు జరుగుతున్నాయని, వచ్చే ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసి పోటీ చేసే అవకాశాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. అమిత్ షా, ప్రధాని నరేంద్ర మోదీ అపాయింట్మెంట్ దొరక్కపోవడంతో తెలంగాణ అంశాల పేరుతో కేంద్ర మంత్రులను కలుస్తున్నట్లు కేటీఆర్ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కెటీఆర్ పార్టీ మనుగడ కోసమే ఢిల్లీ వీధుల్లో తిరుగుతున్నారని వెంకట్ అన్నారు. కేసీఆర్ కోసం ఫామ్హౌస్లో డమ్మీ అసెంబ్లీ పెట్టే పరిస్థితి వస్తుందేమోనని ఎద్దేవా చేశారు. ఉదయం కేంద్ర మంత్రులను కలుస్తున్నానని చెప్పే కేటీఆర్.. రాత్రివేళ ఎవరిని కలుస్తున్నారో తమకు తెలుసని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ఇప్పుడు ముగిసిన అధ్యాయమని, ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయాలనే ఆ పార్టీ కొనసాగిస్తోందని విమర్శించారు. కేసీఆర్ నుంచే పచ్చి అబద్దాలు చెప్పే రాజకీయ సంస్కృతి బీఆర్ఎస్కు వచ్చిందని ఆరోపించారు. హైడ్రాపై చేస్తున్న విమర్శలను కూడా బల్మూరి వెంకట్ ఖండించారు. బఫర్ జోన్లో భూములు ఉంటే ఫిర్యాదు చేయాల్సిందేనని, హైడ్రాను కోర్టు తప్పుపట్టలేదని, కేవలం కమిషనర్ కోర్టుకు హాజరుకాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసిందని స్పష్టం చేశారు. హైడ్రా ఇప్పటికే వేల ఎకరాల ప్రభుత్వ భూములను, వేల కోట్ల విలువైన ఆస్తులను కాపాడిందని తెలిపారు. ఢిల్లీలో జరిగిన కీలక పరిణామాలపై కేటీఆర్ స్పందించకుండా సంగ్రామ సభల పేరుతో అసలు సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యేలకు గత ప్రభుత్వంలో భద్రత కల్పించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ అవసరమైన భద్రత కల్పిస్తోందని, పెద్ది సుదర్శన్ రెడ్డి కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక గ్రీన్ ఛానల్ కూడా ఏర్పాటుచేశారని పేర్కొన్నారు.

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. గజ్వేల్ సిఐ రవి కుమార్



**గజ్వేల్ జులై 29, (నేటి తరం)**
రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయన్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని గజ్వేల్ సిఐ రవి కుమార్ బుధవారం ప్రకటనలో సూచించారు. ప్రభుత్వం జారీ చేస్తున్న వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరమైతే తప్ప ఇంటి నుండి బయటకు వెళ్లాలని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, శిథిలావస్థలో ఉన్న వంతెనలపై, వరద ప్రవాహం ఉన్న రోడ్లపై ప్రయాణం చేయవద్దన్నారు.తెగిపడిన విద్యుత్ తీగలు, కరెంటు స్తంభాలు , ట్రాన్స్ఫార్మర్లకు దూరంగా ఉండాలని, ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే విద్యుత్ సిబ్బందికి, పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. తెలియజేయండి. ఎత్తయిన ప్రదేశాల్లో, ఎత్తైన చెట్ల కింద ఉండవద్దని, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించ వద్దన్నారు. చేపలు పట్టేవాళ్ళు చెరువులు, బావులు,కుంటలు,కాలువలు వద్దకు వెళ్ళవద్దని, రైతులు వ్యవసాయ పనుల కోసం బావులు, పొలాల్లోకి వెళ్ళినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు., ఏదైనా ప్రమాదం జరిగితే డయల్ 100 చేసి పోలీసుల కి సమాచారం ఇవ్వాలని సిఐ రవి కుమార్ సూచించారు

# వర్గల్ క్షేత్రంలో... వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు

- గురువులను సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు



**గజ్వేల్ జులై 29,( నేటి తరం)**
ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాదరి క్షేత్రంలో బుధవారం గురు పౌర్ణమి, వ్యాస పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ పండితులు శ్రీ వ్యాస మహర్షితోపాటు ఆధ్యాత్మిక సంపన్నులు, సనాతన ధర్మ మార్గ దర్శకులకు ప్రత్యేక పూజలు నిర్వహించి వేద గురువులు అభి రామాచార్యులు, శ్రీనివాసచార్యులు, ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ శర్మ తదితరులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాస పౌర్ణమి హిందూ సంస్కృతి, సనాతన ధర్మంలో అత్యంత పవిత్రమైన రోజు కాగా, అజ్ఞానమనే చీకటిని తొలగించి, జ్ఞానమనే వెలుగును ప్రసాదించే గురువులను స్మరించుకుని రుణం తీర్చుకోవాలని స్పష్టం చేశారు. ఈ పవిత్రమైన రోజు గురు పౌర్ణమి విశిష్టత, ప్రాముఖ్యత గుర్తు చేస్తుండగా, జగద్గురువు శ్రీ వ్యాస మహర్షిని తొలి గురువుగా పూజించడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు జన్మనిస్తే, ఆ జన్మకు సార్థకతను, సరైన మార్గాన్ని చూపించేది గురువులు కాగా, జీవితంలో విద్య, జ్ఞానం, క్రమశిక్షణ, మంచి మార్గం నేర్పిన గురువును దర్శించుకుని ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - మున్సిపల్ చైర్‌పర్సన్



**గజ్వేల్ జులై 29, (నేటి తరం)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్ విజ్ఞప్తి చేశారు. వర్షాకాలంలో శిథిలావస్థలో ఉన్న పాత ఇళ్లలో నివాసం ఉండకూడదని, విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ తీగలు మరియు విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే రోడ్లపై ప్రయాణించే సమయంలో యూజీడీ మ్యాన్‌హోల్స్‌ను గుర్తిస్తూ అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అదేవిధంగా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఇంటి నుంచి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ పారిశుధ్య వాహనాలకు మాత్రమే అందించాలని కోరారు. ప్రజల సహకారంతోనే పరిశుభ్రమైన, సురక్షితమైన గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌ను నిర్మించగలమని పేర్కొన్నారు

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ ప్రవేశాలకు ఆగస్టు 7 వరకు గడువు




**గజ్వేల్ జులై 29, (నేటి తరం)**
డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం (BRAOU) 2026--27 విద్యాసంవత్సరానికి సంబంధించి డిగ్రీ (బి.ఏ., బి.కాం., బి.ఎస్సి.) ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాల్లో ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ప్రవేశాలు పొందేందుకు ఆగస్టు 7, 2026 వరకు అవకాశం కల్పించినట్లు అధ్యయన కేంద్ర సమన్వయకర్త డా. ఎం. భవాని తెలిపారు.డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందదలచిన అభ్యర్థులు ఇంటర్మీడియట్, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (TOSS), పాలిటెక్నిక్, ఐటీఐ (10о2) లేదా తత్సమాన అర్హత కలిగిన కోర్సుల్లో ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారుఅభ్యర్థులు [www.braouonline.in](http://www.braouonline.in) వెబ్‌సైట్‌లో లేదా TS Online, మీ సేవ, ఇంటర్నెట్ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. అనంతరం రిజిస్ట్రేషన్ ఫారంతో పాటు సంబంధిత ఒరిజినల్ ధ్రువపత్రాలు, జిరాక్స్ ప్రతులను ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గజ్వేల్‌లోని డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో ధ్రువీకరించుకోవాలి. ధ్రువీకరణ అనంతరం ఋా ాఅశ్రీఱఅవ లేదా మీ సేవ కేంద్రాల ద్వారా నిర్ణీత ఫీజు చెల్లించి, రిజిస్ట్రేషన్ ఫారం మరియు ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులను అధ్యయన కేంద్రంలో సమర్పించి ప్రవేశం పొందవచ్చని పేర్కొన్నారు.మరిన్ని వివరాల కోసం డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గజ్వేల్‌ను సంప్రదించాలని సూచించారు.సంప్రదించవలసిన ఫోన్ నంబర్:7382929738

# గజ్వేల్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సిపి రష్మి పెరుమాళ్, ఐపీఎస్

**గజ్వేల్ జులై 28, (నేటి తరం)**
వార్షిక తనిఖీల్లో భాగంగా గజ్వేల్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, మంగళవారం తనిఖీలు నిర్వహించారు.పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్‌కు సిబ్బంది గార్డ్ ఆఫ్ ఆనర్ సమర్పించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణ సిపి పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కాంపౌండ్ వాల్‌పై ప్రజలకు అవగాహన కల్పించేలా వేసిన చిత్రాలను పరిశీలించి అభినందించారు. అలాగే స్టేషన్ ప్రాంగణాన్ని వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను తనిఖీ చేశారు. సిబ్బంది శారీరక దారఢ్యం, మానసిక ఉల్లాసం కోసం పోలీస్ స్టేషన్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్ కోర్ట్‌ను కమిషనర్ ప్రారంభించారు. పోలీస్ సిబ్బందికి కేటాయించిన కిట్ ఆర్టికల్స్‌ను, యూనిఫాం ప్రమాణాలను పరిశీలించారు. ఆ తర్వాత స్టేషన్‌లోని రికార్డులు, వర్తమాన దర్యాప్తులో ఉన్న కేసులు తీవ్రమైన నేరాల వివరాలను క్షుణ్ణంగా సమీక్షించి అధికారులకు పలు





సూచనలు చేశారు. విలేజ్ పోలీసు అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, గ్రామ పెద్దలు, యువతతో సత్సంబంధాలు కొనసాగిస్తూ శాంతిభద్రతలకు సంబంధించిన ముందస్తు సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. పగలు, రాత్రి బీట్ విధులలో భాగంగా అనుమానిత వ్యక్తుల వేలిముద్రలను ఫింగర్‌ప్రింట్ డివైస్ ద్వారా తనిఖీ చేసి, పాత నేరస్తులను గుర్తించాలని సూచించారు. సిద్దిపేట సురక్ష నేత్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామాలలో సీసీటీవీ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రతి గ్రామాలలో సీసీటీవీలు అమర్చుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. సిద్దిపేట్ పోలీస్ ఉద్యోగమిత్ర' ఆన్లైన్ పోర్టల్ గురించి ప్రతి గ్రామంలో యువతకు అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని, అధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాజీవ్ రహదారిని ఆనుకొని ఉన్న గ్రామాలలో రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ, మారుతున్న సమాజానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, సిబ్బంది ప్రతి ఒక్కరూ అన్ని రకాల విధులపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రస్తుతం నేర్చుకుంటున్న పనితీరు మీ సేవా కాలమంతా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించినప్పుడే పోలీస్ శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. డ్యూటీ పరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. స్టేషన్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై, వారి సమస్యలు పనితీరుపై చర్చించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని, ప్రజలతో స్నేహపూర్వకంగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమం చివరలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సిపి మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసీపీ నర్సింలు, గజ్వేల్ టౌన్ ఇన్స్పెక్టర్ రవికుమార్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

# రామ్కీ గో బ్యాక్ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం,

- చెత్త సేకరణ కార్మికుల హక్కులను కాపాడాలి

**గుత్తేదారుల పెత్తనం సహించం,**



**కుత్బుల్లాపూర్, జూలై,29, (నేటితరం): రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి**
ఐడిపిఎల్‌లోని ఎల్ఎస్ ఫంక్షన్ హాల్‌లో కుత్బుల్లాపూర్ జోన్ స్వచ్ఛ ఆటో టిప్పర్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన “రామ్కీ గో బ్యాక్” కార్యక్రమానికి ఎమ్మెల్సీ, ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు ప్రొఫెసర్ కోదండరాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చెత్త సేకరణ కార్మికుల సమస్యలు, వారి ఉపాధి భద్రత, గుత్తేదారుల జోక్యంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రొఫెసర్ కోదండరాం చెత్త సేకరణ చేసే కార్మికుల పనిని ఎట్టి పరిస్థితుల్లోనూ డిస్టర్బ్ చేయరాదని స్పష్టం చేశారు. పని చేసేది కార్మికులే అయినప్పుడు, వారి శ్రమ ఫలితాలు కూడా వారికే దక్కాలని పేర్కొన్నారు. కార్మికులపై ఎవరూ పెత్తనం చెలాయించకూడదని, వారి జీవనోపాధి దెబ్బతినకుండా ప్రభుత్వం అండగా నిలవాల్సిన బాధ్యత ఉందన్నారు.గుత్తేదారుల పెత్తనాన్ని సహించేది లేదని హెచ్చరించిన ఆయన, సియంసీ పరిధిలోని ప్రైమరీ చెత్త సేకరణ వ్యవస్థను కార్మికులకే అప్పగించాలని డిమాండ్ చేశారు. చెత్త సేకరణ రంగంలో పనిచేస్తున్న వేలాది మంది కార్మికుల కుటుంబాల జీవనాధారం దెబ్బతినకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా స్వచ్ఛ ఆటో టిప్పర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కలమడుగు రాజేందర్ మాట్లాడుతూ, కార్మికుల పొట్టకొట్టే ఏ ప్రయత్నాన్నైనా తీవ్రంగా వ్యతిరేకిస్తామని తెలిపారు. కార్మికుల హక్కులను హరించే చర్యలను అడ్డుకుంటామని, వారి ఉపాధికి భంగం కలిగించే వారిని సహించబోమని హెచ్చరించారు. కార్మికుల జోలికి వస్తే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్, స్టీఫెన్, లక్ష్మారెడ్డి, కృష్ణ,వెంకన్న, నరసింహ, రంగన్న, మల్లేష్, అంజి, జగదీష్, ఉత్తరయ్య, ప్రశాంత్, దస్తగిరి, రవి, రామకృష్ణ, అల్వాల్ శ్రీను, కుత్బుల్లాపూర్ జోన్‌కు చెందిన స్వచ్ఛ ఆటో టిప్పర్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్మికుల ఐక్యతను చాటుతూ నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతమైందని యూనియన్ నాయకులు తెలిపారు. చెత్త సేకరణ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం భవిష్యత్తులో కూడా పోరాటాలు కొనసాగిస్తామని వారు వెల్లడించారు.

# గ్రామాల్లో గంజాయి పడగ..!

- మత్తుకు బానిసవుతున్న నేటితరం యువత
- గతంలో కొందరిపై కేసులు నమోదు
- డ్రగ్స్ నియంత్రణపై ఈగల్ టీం పంజా
- తాజాగా ఇందుర్తిలో గంజాయి కలకలం

**చిగురుమామిడి, జులై 29,(నేటి తరం):**
చిగురుమామిడి మండలంలో గంజాయి వినియోగం పెరుగుతోందనే ఆరోపణలు స్థానిక ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా కొందరు యువకులు గంజాయి,వంటి మత్తు పదార్థాలకు బానిసవుతూ తమ భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టుకుంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
విద్యార్థులు,యువత మత్తు పదార్థాల వైపు ఆకర్షితులవడం వల్ల వారి చదువు,ఆరోగ్యం, కుటుంబ జీవితం దెబ్బతింటోందని పలువురు పేర్కొంటున్నారు. గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా గంజాయి వినియోగం క్రమంగా విస్తరిస్తోందని, రహస్యంగా విక్రయాలు జరుగుతున్నాయనే చర్చ సాగుతోంది.

- చీకటిపడితే గుంపులుగా మత్తు సేవనం

చీకటి పడిన తర్వాత కొంతమంది యువకులు గ్రామాల శివార్లు, నిర్మానుష్య ప్రాంతాల్లో గుంపులుగా చేరి గంజాయి సిగరెట్లు సేవిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మైనర్లు కూడా ఈ అలవాటుకు గురవుతున్నారనే ఆందోళన వ్యక్తమవుతోంది. గంజాయి ఎక్కడి నుంచి వస్తోంది,ఎవరు సరఫరా చేస్తున్నారు, స్థానికంగా ఎవరు విక్రయిస్తున్నారు అనే అంశాలపై లోతైన విచారణ జరపాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

- అవగాహనతో పాటు కఠిన చర్యలు అవసరం



తల్లిదండ్రులు తమ పిల్లలపై నిరంతర పర్యవేక్షణ ఉంచాలని, పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సామాజికవేత్తలు సూచిస్తున్నారు. అదే సమయంలో గంజాయి విక్రయాలు, రవాణాపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి అక్రమ కార్యకలాపాలను అరికట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

- గంజాయి వాడకం పై ఉక్కుపాదం మోపుతాశీ– ఎస్సై జగదీశ్వర్

గంజాయి మత్తు పదార్థాల వాడకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు. దీన్ని రూపుమాపేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. గ్రామస్థాయి నుంచి దీన్ని సమూలంగా రూపుమాపే విధంగా పోలీస్ శాఖ నుండి అవసరమైన చర్యలు చేపడతాం.పలు గ్రామాలలో సైతం నిగా ఉంచాం.అయితే గంజాయి నిర్మూలనలో ప్రజల సహకారం కూడా అవసరం. ప్రజలు కూడా పోలీసులకు సహకరిస్తూ. దీనికి సంబంధించిన సమాచారాన్ని 100 కు లేదా స్థానిక పోలీసులకు తెలియజేయాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా నిల్చబడతాయి. అప్పుడే యువతను మత్తు పదార్థాలకు బానిస కాకుండా కాపాడగలుగుతాం.

# అభివృద్ధిలో... ప్రజా ప్రతినిధులు, అధికారుల పాత్ర కీలకం

- సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిధులు వెచ్చించాలి
- గ్రామాల అభివృద్ధికి తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తా
- శాసన మండలి సభ్యులు డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి



**గజ్వేల్ జులై 29, (నేటి తరం)**
గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులు, అధికారుల పాత్ర కీలకం కాగా, నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిధులు వెచ్చించాలని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం గజ్వేల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పంచాయతీల పాలకమండలు ఏర్పడి ఏడు నెలలు కాగా, ఇప్పటికైనా అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేయడం సంతోషమని తెలిపారు. ముఖ్యంగా కేంద్ర నిధులను దృష్టిలో పెట్టుకొని సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలను ప్రభుత్వం నిర్వహించినట్లు చెప్పారు. అయితే పేద ప్రజల సంక్షేమం, పల్లె ప్రాంతాల అభివృద్ధిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు రెండు కళ్ళు కాగా, వారిద్దరూ సమన్వయంతో పనిచేస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. కాగా ప్రతినిత్యం ప్రజలతో మమేకమయ్యే సర్పంచులకు సమస్యలపై అవగాహన ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని యంత్రాంగం వాటి పరిష్కారానికి చొరవచూపాలని ఆకాంక్షించారు. ఇందుకు తన వంతు సంపూర్ణ సహకారం ఉంటుందని పేర్కొన్నారు. అయితే గ్రామాల్లో నెలకొన్న వివిధ సమస్యలను ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తేగా, వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు. వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యాధులు ప్రబలకుండా చూడాలని, త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులు సూచించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు తమ నివేదికలను సభకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సువర్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పెద్దిరెడ్డి అశోక్ రెడ్డి, తహసిల్దార్, ఎంపీడీవో లతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ అధికారి ఇంట్లో బిఆర్ఎస్ నేత దొంగతనం?

- బెడ్ రూమ్ బీరువా లో దాచి ఉంచిన రూ”26 లక్షల నగదు చోరీ

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి జులై 29 నేటితరం**



అటవీ శాఖ అధికారి ఇంటిలోని బెడ్ రూమ్ లోనీ బీరువా లో దాచి ఉంచిన రూ”26 లక్షల నగదు దొంగలు ఎత్తుకెళ్లారు. కరీంనగర్ రూలర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసు కోగా.. ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది, బాధి తుడు అటవీశాఖ అధికారి కాగా. దొంగ తనానికి పాల్పడిన వ్యక్తి మాజీ జడ్పిటిసి, సభ్యురాలి భర్త కావడం గమనా ర్హం విశ్వాసనీయ సమాచార ప్రకారం.. పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఎక్లాస్ పూర్,కు చెందిన అటవీశాఖ అధికారి గుడిమల్ల శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా తీగల గుట్ట మణికేశ్వర నగర్ లోని ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. ఇటీవల స్వగ్రామంలో ఉన్న వ్యవసాయ భూమిని 26 లక్షలకు విక్రయించారు. ఆ నగదును తన అద్దె ఇంటిలో దాచిపెట్టగా, ఈ మధ్యలో ఆ డబ్బు అవసరం పడలేదు, గత నెల చివరి వారం లో డబ్బు అవసరం ఉండడం తో ఓ రోజు ఆ గదికి వెళ్లి చూడ గా తాళం ధ్వంసం చేసి ఉంది, తీసుకొ చ్చిన రూ 26 లక్షలు దొంగతనానికి గురయ్యాయి అని తెలుసుకొని ఇంతకు ముందు ల్యాప్ టాప్ దొంగతనం చేసిన వ్యక్తే తన ఇంట్లోనూ నగదును దొంగతనం చేశాడని బాధితుడు నిర్ధారణకు వచ్చాడు అదేవిధంగా గత నెలలో తన ఇంటికి వచ్చి వెళ్లిన తన స్నేహితుడు మంథని జడ్పిటిసి మాజీ సభ్యురాలు భర్త తగరం శంకర్ లాల్, దొంగతనం చేసినట్లు నిర్ధారించి పోలీసు లకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు శంకర్ లాల్ దొంగతనం చేసినట్లు నిర్ధారించి మంగళ వారం సాయంత్రం అదుపులోకి తీసు కున్నట్లు సమాచారం. మరి ఎవరిదైనా హస్తం ఉందా?అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# రామ్కీ గో బ్యాక్ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

**– చెత్త సేకరణ కార్మికుల హక్కులను కాపాడాలి**
**– గుత్తేదారుల పెత్తనం సహించం**
**– ప్రైమరీ కలెక్షన్ కార్మికులకే కొనసాగించాలని డిమాండ్**






**నేటితరం , జూలై 29:( హైదరాబాద్ )** ఐడిపిఎల్‌లోని ఎల్ఎస్ ఫంక్షన్ హాల్‌లో కుత్బుల్లాపూర్ జోన్ స్వచ్ఛ ఆటో టిప్పర్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "రామ్కీ గో బ్యాక్" కార్యక్రమానికి ఎమ్మెల్సీ, ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు ప్రొఫెసర్ కోదండరాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చెత్త సేకరణ కార్మికుల సమస్యలు, వారి ఉపాధి భద్రత, గుత్తేదారుల జోక్యంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రొఫెసర్ కోదండరాం చెత్త సేకరణ చేసే కార్మికుల పనిని ఎట్టి పరిస్థితుల్లోనూ డిస్టర్బ్ చేయరాదని స్పష్టం చేశారు. పని చేసేది కార్మికులే అయినప్పుడు, వారి శ్రమ ఫలితాలు కూడా వారికే దక్కాలని పేర్కొన్నారు. కార్మికులపై ఎవరూ పెత్తనం చెలాయించకూడదని, వారి జీవనోపాధి దెబ్బతినకుండా ప్రభుత్వం అండగా నిలవాల్సిన బాధ్యత ఉందన్నారు.గుత్తేదారుల పెత్తనాన్ని సహించేది లేదని హెచ్చరించిన ఆయన, సియంసీ పరిధిలోని ప్రైమరీ చెత్త సేకరణ వ్యవస్థను కార్మికులకే అప్పగించాలని డిమాండ్ చేశారు. చెత్త సేకరణ రంగంలో పనిచేస్తున్న వేలాది మంది కార్మికుల కుటుంబాల జీవనాధారం దెబ్బతినకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా స్వచ్ఛ ఆటో టిప్పర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కలమడుగు రాజేందర్ మాట్లాడుతూ, కార్మికుల పొట్టకొట్టే ఏ ప్రయత్నాన్నైనా తీవ్రంగా వ్యతిరేకిస్తామని తెలిపారు. కార్మికుల హక్కులను హరించే చర్యలను అడ్డుకుంటామని, వారి ఉపాధికి భంగం కలిగించే వారిని సహించబోమని హెచ్చరించారు. కార్మికుల జోలికి వస్తే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్, స్టీఫెన్, లక్ష్మారెడ్డి, కృష్ణ,వెంకన్న, నరసింహ, రంగన్న, మల్లేష్, అంజి, జగదీష్, ఉత్తరయ్య, ప్రశాంత్, దస్తగిరి, రవి, రామకృష్ణ, అల్వాల్ శ్రీను, కుత్బుల్లాపూర్ జోన్‌కు చెందిన స్వచ్ఛ ఆటో టిప్పర్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్మికుల ఐక్యతను చాటుతూ నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతమైందని యూనియన్ నాయకులు తెలిపారు. చెత్త సేకరణ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం భవిష్యత్తులో కూడా పోరాటాలు కొనసాగిస్తామని వారు వెల్లడించారు.

# హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై మరో రోడ్డు ప్రమాదం

- ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో ఇద్దరు మృతి
- వరుస ప్రమాదాలు జరుగుతున్నా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్న ప్రభుత్వం..



**హైదరాబాద్ క్రైమ్ ప్రతినిధి జులై 29 నేటితరం** యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ప్రణతి రెడ్డి(20) కత్రావత్ సురేందర్(19) మంగళవారం ఉదయం కారులో కాలేజ్ నుండి గండిపేట మీదుగా కొల్లూరుకు బయలుదేరగా నియోపోలిస్ ఎగ్జిట్ వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుండి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందిన సురేందర్, ప్రణతి ఔటర్ రింగ్ రోడ్డుపై లారీలు ఆపడం వల్ల వరుస రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా, నియంత్రణ చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలం అవుతుందని వాహనదారుల విమర్శలు

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి బూతులో ప్రతి డివిజన్లో కార్యకర్తలు కృషి చేయాలి: పిసిసి ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం.

- **జవహర్‌నగర్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (జవహర్ నగర్ )జూలై 29 నేటితరం** మేడ్చల్ నియోజకవర్గవ్యాప్తంగా ప్రతి డివిజన్, ప్రతి బూతు స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గజ్జల కాంతం పిలుపునిచ్చారు. మంగళవారం జవహర్‌నగర్ వీఆర్ఓ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ప్రతి కార్యకర్త ప్రజలకు వాటి గురించి వివరించాలని సూచించారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్, ప్రతి బూతును సందర్శిస్తూ కార్యకర్తలకు మనోధైర్యం కల్పిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు



పేద ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చాయని, ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావాలంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పించాలని కోరారు.ఓటర్ జాబితా నుంచి ఎవరి పేరూ తొలగిపోకుండా ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని, ఓటు హక్కును పరిరక్షించడం ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఓటరిని చైతన్యపరిచి ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు గొడుగు వేణు, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, జమాల్పూర్ నవీన్, మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, అనంతలక్ష్మి, బూడిద వెంకటేష్, జవహర్‌నగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సోమ నర్సింగ్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాసుల రవి సాయి తదితరులు పాల్గొన్నారు. జవహర్ నగర్ లో ఐసీసీ ప్రధాన కార్యదర్శి మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గజ్జల కాంతం కు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు

# జూబ్లీహిల్స్ సీఐ శ్రీనివాసులు రెడ్డి సస్పెన్షన్.. మహిళ ఫిర్యాదుతో సంచలనం





**హైదరాబాద్ క్రైమ్ బ్యూరో జూలై 29 నేటితరం** హైదరాబాద్‌లో సంచలనం రేపిన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనివాసులు రెడ్డిని విధుల నుంచి సస్పెండ్ చేస్తూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఓ మహిళ చేసిన ఫిర్యాదుపై నిర్వహించిన ప్రాథమిక విచారణలో తీవ్ర ఆరోపణలకు సంబంధించిన ఆధారాలు లభించిన నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నట్లు సమాచారం.

ఫిర్యాదు చేయడానికి వచ్చిన మహిళను లోబర్చుకుని ఆమెను శారీరకంగా వాడుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా, మహిళకు సంబంధించిన వీడియోలను అడ్డం పెట్టుకుని డబ్బులు వసూలు చేసినట్లు కూడా విచారణలో గుర్తించినట్లు తెలుస్తోంది.ఈ వ్యవహారంలో సీఐ శ్రీనివాసులు రెడ్డి, బాధిత మహిళ కొంతకాలం ఒకే ఇంట్లో కలిసి ఉన్నట్లు విచారణలో తేలినట్లు సమాచారం. అనంతరం మహిళను తన నుంచి దూరం చేసేందుకు సీఐ పలుమార్లు ప్రయత్నించినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి.

అయితే బాధిత మహిళ తన వద్ద ఉన్న ఫోటోలు, వీడియోలు, ఇతర ఆధారాలను పోలీసు అధికారులకు సమర్పించడంతో కేసు కీలక మలుపు తిరిగింది. అందుబాటులోకి వచ్చిన ఆధారాలను పరిశీలించిన అనంతరం సీఐ శ్రీనివాసులు రెడ్డిని సస్పెండ్ చేస్తూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# వైద్యుల సేవలు చిరస్మరణీయం

- **వీసీ "డా" రమేష్ రెడ్డి**
- **1000 పిల్లర్స్ లయన్స్ ఆతిథ్య క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే**
- **60 మంది వైద్యులకు ఘన సత్కారం.**






వరంగల్ : సమాజానికి ప్రాణదాతలుగా నిలుస్తూ, నిస్వార్థ సేవనందిస్తున్న వైద్యుల సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని కాళోజీ నారాయణ రావు ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ కే.రమేష్ రెడ్డి అన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం వరంగల్ కేఎంసీ క్యాంపస్‌లోని ఎన్ఆర్ఐ ఆడిటోరియంలో 'డాక్టర్స్ డే' వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. 'లయన్స్ క్లబ్ సంక్షేమం', 'క్లబ్ హెచ్ఎన్‌కే థౌసండ్ పిల్లర్స్' సంయుక్త ఆతిథ్యంలో "హార్ట్‌ఫుల్ సర్వీస్ – హ్యాపీ ఫేసెస్" నినాదంతో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సమాజానికి అంకితభావంతో సేవనందిస్తున్న పలువురు ప్రముఖ వైద్యులను ఘనంగా సత్కరించారు. డాక్టర్స్ హానరింగ్ చైర్మన్ లయన్ డాక్టర్ వైద్యం గౌతమ్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో, డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ నరహరి సుధాకర్ రెడ్డి ప్రారంభోత్సవ అధికారిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ వైద్యులు లేని సమాజాన్ని మనం ఊహించలేమన్నారు. లయన్స్ జిల్లా గవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి డాక్టర్స్ డే వేడుకలను ప్రారంభిస్తూ సమాజంలోని ముఖ్య వృత్తులలో ఉన్న వారిని గుర్తించి ప్రోత్సహించడం తమ కార్యక్రమాల్లో ప్రత్యేక భాగం అన్నారు. అందులో భాగంగా ఈరోజు ఉమ్మడి జిల్లాలోని పేరెన్నిక కన్నా 60 మంది వైద్యులను సత్కరింప చేస్తున్నామని చెప్పారు. ఈ వేడుకల్లో భాగంగా.. ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ పి. హరికిషన్ రెడ్డి, సెకండ్ వైస్ గవర్నర్ లయన్ రేవూరి రమణ రెడ్డి, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ అడ్వైజర్ పీసీజీ లయన్ ఎన్.వెంకటేశ్వర రావు, చీఫ్ అడ్వైజర్ పీసీజీ లయన్ ముచ్చ రాజి రెడ్డి, జీఏటీ అడ్వైజర్ పిడిజి ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. వీరితో పాటు పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు లయన్ కుందూరు వెంకట్ రెడ్డి, లయన్ పొట్లపల్లి శ్రీనివాస్ రావు, లయన్ టి.లక్ష్మీనర్సింహ రావు, లయన్ లయన్ డాక్టర్ కే. సుధాకర్ రెడ్డి, లయన్ డాక్టర్ కే.రాజేందర్ రెడ్డి, లయన్ డాక్టర్ డి.లవ కుమార్ రెడ్డి తదితరులు వేడుకలను శోభాయమానం చేశారు. డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ లయన్ పాము శ్రీనివాస్, ట్రెజరర్ లయన్ చొప్పరి సోమయ్య; రీజినల్ చైర్మన్లు లయన్ పబ్బ చంద్రమోహన్, లయన్ బిల్లా సులోచన, లయన్ తాడూరి రేణుక, లయన్ డి. వెంకటసుబ్బయ్య, లయన్ డాక్టర్ ఎస్. నాగవాణి, లయన్ డాక్టర్ జైన రమేష్ తదితరులు కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారు. హోస్ట్ క్లబ్ అధ్యక్షులు లయన్ వైద్యం రాజగోపాల్, కార్యదర్శి లయన్ గంజి నరహరి, కోశాధికారి లయన్ మార్త పాపయ్య తదితరులు ఈ కార్యక్రమ విజయవంతంలో కీలక పాత్ర పోషించారు. సత్కారం అందుకున్న వైద్యుల్లో డా.కె.సుధాకర్ రెడ్డి, డాక్టర్.నాగార్జున రెడ్డి, డా.లవకుమార్ రెడ్డి, డా.బైరి.లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

# హైడ్రా మీద మరో ఇద్దరు సీనియర్ జడ్జిల ఆగ్రహం

- **భూమి ఓనర్లకు నోటీసులివ్వకుండా మీ ఇష్టమొచ్చినట్టు వ్యవహరిస్తారా అంటూ ఆగ్రహం ..**



**హైదరాబాద్ ప్రతినిధి జులై 29నేటితరం** ప్రైవేట్ స్థలాన్ని ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హైడ్రా ఏర్పాటుచేసిన బోర్డును 24 గంటల్లో తొలగించాలని ఆదేశించిన హైకోర్టు భూమి ఓనర్లకు నోటీసులివ్వకుండా మీ ఇష్టమొచ్చినట్టు వ్యవహరిస్తారా అంటూ ఆగ్రహం హయత్‌నగర్ మండలం సాహెబ్ నగర్ కాలనీలోని ప్లాట్ నం.10లో హైడ్రా ఏర్పాటుచేసిన బోర్డును సవాల్ చేస్తూ ఝాన్సీ, మరో వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన జస్టిస్ బీ విజయ్ సేన్ రెడ్డి ఈ వ్యవహారంపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని సూచిస్తూ తదుపరి విచారణను ఆగస్టు 11కు వాయిదా మరో కేసులో నోటీసు ఇవ్వకుండా, వివరణకు అవకాశం కల్పించకుండా కూల్చివేతలకు దిగడంపై హైడ్రాతో పాటు తహసీల్దార్ వ్యవహారాన్ని తప్పుబట్టిన జస్టిస్ ఎన్వీ శ్రవణ్ కుమార్ కొండాపూర్‌లోని 350 చదరపు గజాల ప్లాటుకు చెందిన కాంపౌండ్ గోడ, వాచ్మన్ గదిని హైడ్రా కూల్చివేయడాన్ని సవాలు చేస్తూ పెమ్మసాని సుధారాణి దాఖలు చేసిన పిటిషన్ పై జస్టిస్ ఎన్వీ శ్రవణ్ కుమార్ విచారణ
కొండాపూర్‌లోని సర్వే నంబర్ 60లో ప్రైవేట్ స్థలంలోని కాంపౌండ్ గోడను కూల్చివేయాలంటూ హైడ్రాకు ఏ ఆధారాలతో లేఖ రాశారని శేరిలింగంపల్లి తహసీల్దార్‌ను నిలదీసిన హైకోర్టు..నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు ఎలా చేపట్టారని హైడ్రాను ప్రశ్నించి.. అలాగే ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హైడ్రాకు సమాచారం ఎందుకు ఇచ్చారో ఈ నెల 30న వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని తహసీల్దార్‌ను ఆదేశిస్తూ విచారణను వాయిదా వేశారు

# తెలంగాణలో పోలీస్ కొలువుల జాతర..

- **7,437 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ..**




**తెలంగాణ ప్రతినిధి జులై29 నేటితరం** రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న లక్షలాది మంది నిరుద్యోగులకు ప్రభుత్వం గుడ్న్యూస్ చెప్పింది. ఈ మేరకు పోలీస్ శాఖలో సివిల్, ఏఆర్, స్పెషల్ పోలీసు, ఫైర్, జైళ్లశాఖలో పలు ఖాళీల భర్తీకి సంబంధించి 7,437 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ను విడుదల చేసింది. త్వరలో దరఖాస్తు తేదీలను ప్రకటిస్తామని పోలీసు నియామక మండలి తెలిపింది. ఆన్లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని తెలిపింది. వివరాలకు ్స్త్రజూతీఎ.అఅ వెబ్‌సైట్ సంప్రదించాలన్న నియామక మండలి తెలిపింది.

- **ఏయే విభాగాల్లో ఎన్ని ఉద్యోగాలు**

**ఎస్ఐ(సివిల్) – 148**
**ఎస్ఐ(ఏఆర్)–14**
**టీజీఎస్పీ ఎస్ఐ – 12**
**ఎస్ఏఆర్‌సీపీఎల్ ఎస్ఐ –3**
**ఎస్ఐ (ఫింగర్ ప్రింట్ బ్యూరో) – 23 పోస్టులు**

**కానిస్టేబుల్ : ఎస్ఐ ఉద్యోగాలతో పాటు కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి కాడా పోలీసు నియమాక మండలి నోటిపికేషన్ జారీ చేసింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.**

**కానిస్టేబుల్ (సివిల్) 3,697**
**కానిస్టేబుల్ ఏఆర్ 1052**
**పీటీవో కానిస్టేబుల్ 20**
**కానిస్టేబుల్ మెకానిక్ 7**
**స్పెషల్ పోలీస్ (ఎస్ఐ) 44**
**కానిస్టేబుల్ 1,038**
**ఫైర్ విభాగంలో :**

**స్టేషన్ ఫైర్ ఆఫీసర్ 39,**
**ఫైర్ ఫైటర్ 751 పోస్టులు**
**డిప్యూటీ జైలర్ (మెన్) 14**
**డిప్యూటీ జైలర్ (మహిళ) ఒక పోస్టు**
**వార్డర్ (మేల్) 196**
**వార్డర్ (మహిళ) 12 పోస్టులు భర్తీ**
**త్వరలో దరఖాస్తు తేదీలు ప్రకటిస్తామన్న పోలీసు నియామక మండలి అధికారులు**

# వైసిపి హయాంలో జాబ్ క్యాలెండర్ విఫలం డీఎస్సీ పై మాట్లాడే నైతిక హక్కు వైసీపీ కు లేదు

**– పల్నాడు జిల్లా టీడీపీ పార్టీ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత పారదర్శకంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నిర్వహించిన మెగా డీఎస్సీ నియామకలపై వైసీపీ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారం అని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించిన కూటమి ప్రభుత్వ విజయాన్ని జీర్ణించుకోలేక వైసీపీ అసత్య ప్రచారానికి పాల్పడుతుంది అని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయ, ఉద్యోగుల జీవితాలతో చెలగాట మాడినది వైసిపి ప్రభుత్వం అన్నారు. కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థలో నూతన సంస్కరణలు తీసుకొచ్చిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి ఇచ్చిన హామీ నిలబెట్టుకుందని అని అన్నారు. మెగా డీఎస్సీ నిర్వహణలో ఎలాంటి అక్రమాలు జరిగాయో ఆధారాలతో నిరూపించాలని చాలెంజ్ చేసి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పలుమార్లు బహిరంగ సవాల్ చేస్తే వైసీపీ నాయకత్వం ఎందుకు స్పందించడం లేదన్నారు. పని పాట లేని వైసిపి నాయకులు నిర్వహిస్తున్న డీఎస్సీ ఆందోళనలో నిజమైన డీఎస్సీ అభ్యర్థులు కనీసం నిరుద్యోగ యువత అయిన ఉన్నారా అని ప్రశ్నించారు. యువతకు ఉద్యోగాలు కల్పించిన కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం మానుకోవాలని లేని పక్షంలో ప్రజలే తగిన సమయంలో తగిన బుద్ధి చెప్తారని అమీర్ అలీ హెచ్చరించారు.

# చెర్లపల్లి పరిశ్రమలో విషాదం

**మరమ్మతుల సమయంలో యంత్రంలో చిక్కుకుని కార్మికుడు మృతి**



**మేడ్చల్ జిల్లా.(చెర్లపల్లి) ప్రతినిధి జులై 29నేటితరం** మేడ్చల్ మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలోని చెర్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధి ఇండస్ట్రియల్ ఏరియాలో విషాద ఘటన చోటుచేసుకుంది. సుదర్శన్ ఇండస్ట్రీస్‌లో సి.ఎన్.సి. లేజర్ మిషన్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న సురేష్ బాబు (42) మిషన్ మరమ్మతులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు యంత్రంలో చిక్కుకుని అక్కడికక్కడే మృతి చెందాడు.సమాచారం అందుకున్న చెర్లపల్లి పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు. అలాగే పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా అనే అంశంపై కూడా సంబంధిత అధికారులు విచారణ చేపట్టారు. ఈ ఘటనతో పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# 10 ఏళ్లుగా మురుగునీటిలోనే జీవనం

▪ రాజీవ్ గృహకల్ప కాలనీలో పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలు





**నేటితరం జూలై 29,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా.**
మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కీసర సర్కిల్ దమ్మాయిగూడ డివిజన్ లోని పేదలకు సొంత గృహాన్ని అందించి గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నిర్మించిన రాజీవ్ గృహకల్ప కాలనీ నేడు తీవ్ర పారిశుద్ధ్య సమస్యలకు నిలయంగా మారింది. గత 1ా సంవత్సరాలుగా కాలనీలోని మురుగు కాలువల వ్యవస్థ పూర్తిగా దెబ్బతినడంతో వందలాది కుటుంబాలు నరకయాతన అనుభవిస్తున్నాయి.

కాలనీలోని భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పలు చోట్ల ధ్వంసమై మురుగునీరు రోడ్లపైకి పొంగిపొర్లుతోంది. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారి ఇళ్ల పరిసరాలు మురుగునీటితో నిండిపోతున్నాయి. దుర్వాసన, దోమల విజృంభణ, అపరిశుభ్ర వాతావరణం కారణంగా చిన్నారులు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం రోజురోజుకూ పెరుగుతోంది.

కాలనీవాసులు గత 15 ఏళ్లుగా సంబంధిత శాఖల అధికారులకు, ప్రజాప్రతినిధులకు అనేకసార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పుడప్పుడు వారి వారి బ్లాక్ లో తాత్కాలిక మరమ్మతులు చేసినప్పటికీ అవి కొద్ది రోజులకే మళ్లీ దెబ్బతిని సమస్య యథాతథంగా కొనసాగుతోందని వారు చెబుతున్నారు.

డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతినడంతో అంతర్గత రహదారులు కూడా పాడై ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ప్రభుత్వ సంక్షేమ పథకం కింద నిర్మించిన ఈ కాలనీ కనీస పారిశుద్ధ్య సౌకర్యాలు కూడా లేక ప్రజలకు ఇబ్బందులు కలిగించడం బాధాకరమని స్థానికులు అంటున్నారు. జిల్లా యంత్రాంగం, మున్సిపల్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి కాలనీని పరిశీలించాలని, తాత్కాలిక మరమ్మతులకు బదులుగా పూర్తిస్థాయి డ్రైనేజీ వ్యవస్థ పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేసి శాశ్వత పరిష్కారం కల్పించాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

11

# జాతీయ గౌరవ పరిరక్షణకు బలమైన చట్టాలు అవసరం

▪ జాతీయ చిహ్నాల పరిరక్షణకు కాలానుగుణంగా చట్టాలను బలోపేతం చేయాలని సూచన
▪ జాతీయ గౌరవానికి అవమానం నిరోధక (సవరణ) బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు: ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**నేటితరం న్యూఢిల్లీ, జూలై 29**
దేశ గౌరవం అంటే కేవలం జాతీయ జెండా, జాతీయ గీతం, రాజ్యాంగం మాత్రమే కాదని, దేశ సార్వభౌమత్వం, స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, అమరవీరుల త్యాగాలకు అవి ప్రతీకలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. రాజ్యసభలో "జాతీయ గౌరవానికి అవమానం నిరోధక (సవరణ) బిల్లు--2026" పై జరిగిన చర్చలో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ.. డిజిటల్ యుగంలో జాతీయ చిహ్నాల అవమానం క్షణాల్లో ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించే పరిస్థితి ఉన్నందున కాలానికి అనుగుణంగా చట్టాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. భావ ప్రకటనా స్వేచ్ఛకు ఈ సవరణ బిల్లు వ్యతిరేకం కాదని, రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛతో పాటు దేశ సమగ్రత, సార్వభౌమత్వం, ప్రజా శాంతి పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వాలను విమర్శించడం ప్రజాస్వామ్య హక్కేనని, అయితే దేశ గౌరవాన్ని అవమానించే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేశారు. జాతీయ చిహ్నాల పట్ల గౌరవాన్ని పెంపొందించేలా పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. అలాగే ఉద్దేశపూర్వకంగా జాతీయ గౌరవాన్ని అవమానించే వారిపై చట్టం కఠినంగా అమలవ్వాలని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా భారత జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య సేవలను గుర్తు చేసిన ఎంపీ రవిచంద్ర, వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ తరఫున డిమాండ్ చేశారు. చివరగా, దేశ గౌరవాన్ని పరిరక్షించే లక్ష్యంతో తీసుకొచ్చిన జాతీయ గౌరవానికి అవమానం నిరోధక (సవరణ) బిల్లు--2026కు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తెలిపారు.

# బీఆర్ఎస్ ఆరోపణలు నిరాధారం: కాంగ్రెస్ మైనారిటీ నేతలు

▪ మైనారిటీల సంక్షేమానికి ఎమ్మెల్యే నాయిని కృషి చేస్తున్నారని వెల్లడి





**నేటితరం హనుమకొండ, జూలై 29**
వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిపై బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు చేస్తున్న ఆరోపణలు నిరాధారమని కాంగ్రెస్ మైనారిటీ నాయకులు పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం మైనారిటీల పేరును ఉపయోగిస్తూ అసత్య ప్రచారం చేస్తున్నారని వారు ఆరోపించారు.

బుధవారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో కాంగ్రెస్ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా వరంగల్ వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ ఇస్మాయిల్ షంషీ మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముస్లిం మైనారిటీల సంక్షేమానికి ఆశించిన స్థాయిలో చర్యలు చేపట్టలేదని విమర్శించారు. ప్రస్తుతం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముస్లింల ఖబ్రస్తాన్ కోసం మూడు ఎకరాల భూమి, క్రైస్తవుల శ్మశానవాటిక కోసం మరో మూడు ఎకరాల భూమిని కేటాయించేందుకు చర్యలు తీసుకున్నారని, ఆయా స్థలాల్లో రహదారి, ప్రహరీ గోడ, ప్రవేశ ద్వారం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి హామీ ఇచ్చారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన 12 శాతం ముస్లిం రిజర్వేషన్ల హామీ అమలులోకి రాలేదని ఇస్మాయిల్ షంషీ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మైనారిటీల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్థానిక సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్నారని అన్నారు. రాష్ట్ర మైనారిటీ జర్నల్ కార్యదర్శి రహీమున్నీసా బేగం మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో షాదీఖానా కోసం కోరిన భూమి విషయంలో స్పందన లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత షాదీఖానా నిర్మాణానికి భూమి కేటాయింపు ప్రక్రియ వేగవంతమైందని పేర్కొన్నారు. సర్వే నంబర్ 579లో తొలుత కేటాయించిన 25 గుంటల స్థలం అనువుగా లేదని అధికారులు సూచించడంతో ఆ కేటాయింపును రద్దు చేశారని, అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జోక్యంతో సంబంధిత అధికారులు పునఃపరిశీలించి కేటాయింపు ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేలా చర్యలు తీసుకున్నారని ఆమె తెలిపారు.

మైనారిటీల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలను ప్రజలు విశ్వసించరని కాంగ్రెస్ మైనారిటీ నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

విలేకరుల సమావేశం అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి మద్దతుగా నాయకులు పాలాభిషేకం నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు.

ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ నసీమ్ జహాన్, మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ ఇస్మాయిల్ షంషీ, అజర్ సహాని, షేక్ యాఖూబ్, షేక్ షకీల్, అయేషా నస్రీన్, సయ్యద్ గౌస్, రెహమాన్, మజీద్, డివిజన్ అధ్యక్షుడు జాఫర్, గౌస్

# సీబీఎస్-ఈ క్లస్టర్ అథ్లెటిక్స్‌లో బిర్లా ఓపెన్ మైండ్స్ విద్యార్థుల ప్రతిభా జైత్రయాత్ర

▪ 455 పాఠశాలల మధ్య వరంగల్ విద్యార్థుల సత్తా చాటింపు
▪ రిలేలో నాలుగో స్థానం.. వ్యక్తిగత విభాగాల్లో రన్నరప్, మూడో స్థానం సహా విశిష్ట ప్రదర్శన
▪ విద్యార్థినీలను అభినందించిన బిర్లా విద్యా సంస్థల చైర్మన్ లయన్ డాక్టర్ వెంకటేశ్వర్ రావు




**నేటితరం బ్యూరో, జూలై 29**
జాతీయ స్థాయి క్రీడా వేదికపై వరంగల్ బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ (బోమిస్) విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటారు. హైదరాబాద్ లో నిర్వహించిన ప్రతిష్టాత్మక సీబీఎస్ఈ క్లస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో పాఠశాల క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చారు. దేశ వ్యాప్తంగా 455 సీబీఎస్ఈ పాఠశాలల నుంచి 8,561 మంది అథ్లెట్లు పాల్గొన్న ఈ భారీ పోటీల్లో బోమిస్ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, క్రీడా నైపుణ్యాలతో ఆకట్టుకుని పలు విభాగాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. అండర్--17 బాలుర 4ఞ100 మీటర్ల రిలే విభాగంలో బోమిస్ జట్టు 455 పాఠశాలల మధ్య నాలుగో స్థానం సాధించి విశేష ప్రతిభ కనబరిచింది. వ్యక్తిగత పోటీల్లో కౌశిక్ 200 మీటర్ల పరుగు పందెంలో రన్నరప్ (ద్వితీయ స్థానం) సాధించగా, శరణ్య 100 మీటర్ల పరుగు విభాగంలో మూడో స్థానం దక్కించుకొని పాఠశాలకు కీర్తి తెచ్చారు.

అలాగే షారోన్ షాట్‌పుట్ ఫైనల్స్‌కు అర్హత సాధించగా, అండర్--17 బాలుర లాంగ్ జంప్ విభాగంలో ఆరో స్థానం సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జయప్రకాష్ మాట్లాడుతూ.. "ఎన్ని సవాళ్లు ఎదురైనా విజేతల ఆత్మవిశ్వాసం ఎప్పుడూ తగ్గదు. మా విద్యార్థులు దేశంలోని అత్యుత్తమ క్రీడాకారులతో పోటీ పడే సామర్థ్యం తమకు ఉందని మరోసారి నిరూపించారు. ఇది విజయయాత్రకు ఆరంభం మాత్రమే. రాబోయే పోటీల్లో మరిన్ని పతకాలు సాధించి పాఠశాలకు మరింత పేరు తీసుకువస్తారనే నమ్మకం ఉంది" అని అన్నారు. విజేతలైన విద్యార్థులను, వారికి శిక్షణ అందించిన కోచ్‌లను పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం అభినందించి, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. బోమిస్ విద్యార్థుల ఈ విజయం వరంగల్ నగరానికి, పాఠశాలకు గర్వకారణంగా నిలిచిందని పలువురు విద్యావేత్తలు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

# స్నేహం మానవత్వానికి చిరునామా.. జీవితానికి చిరస్థాయి బలమైన బంధం

▪ అంతర్జాతీయ స్నేహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖ సామాజికవేత్త, విద్యావేత్త శ్రీనివాస రామానుజన్ ఒలంపియాడ్ స్కూల్ అధినేత డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి




**నేటితరం బ్యూరో, జూలై 29**
స్నేహం అనేది జీవితాన్ని ఆనందమయం చేసే అమూల్యమైన అనుబంధమే కాకుండా సమాజంలో మానవీయ విలువలను, పరస్పర విశ్వాసాన్ని పెంపొందించే గొప్ప బలమైన బంధం అని ప్రముఖ సామాజికవేత్త, విద్యావేత్త, శ్రీనివాస రామానుజన్ ఒలంపియాడ్ స్కూల్ అధినేత లయన్ డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి అన్నారు. గురువారం అంతర్జాతీయ స్నేహ దినోత్సవం – జూలై 30 సందర్భంగా చిరకాల మిత్రులకు, విద్యార్థులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, జనగామ జిల్లా ప్రజలకు, ఓరుగల్లు ప్రజలకు డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి మాట్లాడుతూ.. నిజమైన స్నేహం కష్టకాలంలో తోడుగా నిలిచి మనిషికి ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని అందిస్తుందని అన్నారు. స్నేహ బంధాలు కుటుంబాల మధ్య, సమాజంలోని వివిధ వర్గాల మధ్య ఐక్యతను పెంపొందించి శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థి దశలో ఏర్పడే మంచి స్నేహాలు వ్యక్తిత్వ వికాసానికి బలమైన పునాదిగా నిలుస్తాయని, విద్యతో పాటు క్రమశిక్షణ, పరస్పర గౌరవం, సహకార భావనలను అలవర్చుకోవాలని సూచించారు. నేటి డిజిటల్ యుగంలో ప్రత్యక్ష మానవ సంబంధాలు, ఆప్యాయత, పరస్పర ఆదరణ మరింత అవసరమని డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ప్రేమ, స్నేహం, సేవాభావాన్ని జీవితంలో భాగంగా చేసుకుని సమాజ అభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ అంతర్జాతీయ స్నేహ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి కుటుంబంలో ఆనందం, ప్రతి స్నేహ బంధంలో విశ్వాసం, ప్రతి జీవితంలో విజయాలు నిండాలని ఆకాంక్షించారు.

# ఖైరతాబాద్ లో గురు పూజ వేడుకలు



**నేటితరం హైదరాబాద్, జూలై 29**
గురు పౌర్ణమి సందర్భంగా ఎస్సి మోర్చ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఆధ్వర్యంలో బుధవారం ఖైరతాబాద్ బడా గణేష్ పక్కన ఉన్న శివాలయం లో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పరమపుజ్యులైన శ్రీ సంత్ శిరోమని గురు రవిదాస్ మహరాజ్ గారి చిత్రపటానికి పూలమాల సమర్పించిన గురు పూజ చేసిన హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఎస్సి మోర్చ అద్యక్షులు శ్రీ: జీ:అంబేద్కర్ గారు ,సంత్ రవిదాస్ మహరాజ్ జయంతి ఉత్సవాల జాయింట్ కన్వీనర్ మానేకార్ చంద్రుబాబా, వీణామాదురీ,ప్రేమ్ రాజ్ లక్ష్మణ్,ఆదర్శ, నవీన్,విష్ణు,రాజేందర్,గోపి,విజయ్,మరియు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రశ్నపత్రాల లీక్ ఘటనలపై శ్వేతపత్రం విడుదల చేయాలి



**నేటితరం హైదరాబాద్, జూలై 29**
తెలంగాణలో దశాబ్ద కాలంలో జరిగిన ప్రశ్నపత్రాల లీక్ ఘటనలపై సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం కాచిగూడ లోని బీసీ మహాసభ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. నీట్ పత్రాల లీక్ కు బాధ్యత వహించి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. తెలంగాణలో ప్రశ్న పత్రాల లీక్ ఘటనలపై ప్రభుత్వం వెంటనే స్పందించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# బలవంతుల సదయ్యకు ఘన నివాళి అర్పించిన డా. పగడాల కాళీ ప్రసాద్ రావు

▪ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం



**నేటితరం హనుమకొండ, జూలై 29**
ఓబీసీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బలవంతుల రాజు, బలవంతుల శ్రీకాంత్‌ల తండ్రి స్వర్గీయ బలవంతుల సదయ్య సంవత్సరిక కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన డా. పగడాల కాళీ ప్రసాద్ రావు, సదయ్య సేవలను స్మరించుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, బీజేపీ కుటుంబం ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సముద్రాల రవి, మాజీ ఎంపీటీసీ మానగాని శంకర్, పెంచికలపేట చేనేత సంఘం చైర్మన్ కందకట్ల రమేష్, అల్లి మహేందర్, రాజేందర్, బోయిని రాజ్‌కుమార్, మృతుని కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్యంపై ఆరా తీసిన కెప్టెన్ లక్ష్మికాంతరావు

- యశోద ఆస్పత్రిలో పరామర్శ..
- పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన కెప్టెన్ లక్ష్మీకాంతరావు, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



**నేటితరం బ్యూరో, జూలై 29**

సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డికి అందుతున్న వైద్య చికిత్స, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి సతీమణి సహా కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన వారు, ధైర్యంగా ఉండాలని సూచించారు. వైద్యుల పర్యవేక్షణలో మెరుగైన చికిత్స కొనసాగుతోందని తెలుసుకున్న అనంతరం కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.

పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకుని ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షించిన కెప్టెన్ లక్ష్మీకాంతరావు, వొడితల సతీష్ కుమార్ ఆయనకు అందుతున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు.

# మృత హోంగార్డ్ కుటుంబానికి పోలీస్ శాఖ అండ

- రూ.5 లక్షల ఆర్థిక సాయం చెక్కు అందజేసిన సీపీ ఎన్. శ్వేత



**నేటితరం వరంగల్, జూలై 29**

విధి నిర్వహణలో ఉండగా ఆకస్మికంగా మృతి చెందిన హోంగార్డ్ కుటుంబానికి రాష్ట్ర పోలీస్ శాఖ ప్రకటించిన రూ.5 లక్షల ఆర్థిక సాయాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ బుధవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అందజేశారు. దుగ్గొండి పోలీస్ స్టేషన్ పరిధిలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ గత ఏడాది ఆకస్మికంగా మృతి చెందిన పి. శ్రీనివాస్ రెడ్డి సతీమణికి రూ.5 లక్షల ఆర్థిక సాయం చెక్కును సీపీ ఎన్. శ్వేత అందించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సీపీ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ధైర్యంగా ఉండాలని సూచించారు.

రాష్ట్ర పోలీస్ శాఖకు సహాయక సేవలు అందిస్తున్న హోంగార్డులు విధి నిర్వహణలో ఆకస్మికంగా లేదా ప్రమాదాల్లో మరణించిన సందర్భాల్లో వారి కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించే నిర్ణయాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని సీపీ తెలిపారు. హోంగార్డుల సంక్షేమానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు డీసీపీ శ్రీనివాస్, హోంగార్డ్స్ ఆర్ఐ చంద్రశేఖర్‌తో పాటు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఖరీదైన ఐఫోన్‌ను యజమానికి అప్పగింపు

- కాజీపేట ట్రాఫిక్ పోలీసుల బాధ్యతాయుతమైన సేవలను కొనియాడిన స్థానికులు



**నేటితరం వరంగల్-కాజీపేట, జూలై 29**

కాజీపేట ట్రాఫిక్ పోలీసుల అప్రమత్తత, నిజాయితీతో పోగొట్టుకున్న ఖరీదైన ఆపిల్ ఐఫోన్ తిరిగి యజమాని చేతికి చేరింది. పోలీసులు చూపిన బాధ్యతాయుతమైన సేవలను స్థానికులు అభినందించారు. బుధవారం కాజీపేట జంక్షన్‌లో ట్రాఫిక్ ఎస్ఐ బి. మంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఓ ఆపిల్ ఐఫోన్ కనిపించింది. అక్కడే విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సారయ్య ఆ ఫోన్‌ను ఎస్ఐ మంగాకు అప్పగించారు. అనంతరం పోలీసులు సెల్‌ఫోన్‌కు సంబంధించిన వివరాలను పరిశీలించి, అవసరమైన ధృవీకరణ ప్రక్రియ పూర్తి చేసి అసలైన యజమానిని గుర్తించారు. అనంతరం ఆ ఐఫోన్‌ను యజమానికి అప్పగించారు. పోగొట్టుకున్న విలువైన మొబైల్ ఫోన్ తిరిగి దక్కడంతో బాధితుడు ఆనందం వ్యక్తం చేస్తూ ట్రాఫిక్ ఎస్ఐ బి. మంగా, హెడ్ కానిస్టేబుల్ సారయ్యతో పాటు పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా కాజీపేట ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు సూచనలు చేస్తూ, మొబైల్ ఫోన్‌లు లేదా ఇతర విలువైన వస్తువులు పోయిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు. సకాలంలో సమాచారం అందిస్తే పోగొట్టుకున్న వస్తువులను గుర్తించి యజమానులకు త్వరగా అప్పగించే అవకాశం ఉంటుందని తెలిపారు.

# టిటిడి పేరుతో సైబర్ నేరగాళ్ల మోసం

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పేరుతో సైబర్ మోసగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారు. టీటీడీ అధికారిక వెబ్‌సైట్‌ను పోలి ఉండేలా ఫేక్ వెబ్‌సైట్ రూపొందించి, భక్తులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. నకిలీ వెబ్‌సైట్‌ను సృష్టించి, అర్జిత సేవలు, వీఐపీ బ్రేక్ దర్శనం, శ్రీవాణి ట్రస్ట్ దర్శన టికెట్లు అందుబాటులో ఉన్నట్లు చూపిస్తూ భక్తులను ఆకర్షిస్తున్నారని తెలిపారు. ఈ ఫేక్ వెబ్‌సైట్‌లో టికెట్లు బుక్ చేసేందుకు ప్రయత్నించే భక్తుల నుంచి వ్యక్తిగత వివరాలు, బ్యాంకింగ్ సమాచారం, ఆన్‌లైన్ చెల్లింపులు సేకరించి సైబర్ మోసాలకు పాల్పడే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. టీటీడీ అధికారిక వెబ్‌సైట్‌ను పోలి ఉండేలా డిజైన్ చేయడంతో చాలామంది భక్తులు ఇది అసలైన వెబ్‌సైట్‌గా భావించి మోసపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఇలాంటి నకిలీ వెబ్‌సైట్ల విషయంలో ఇప్పటికే పలుమార్లు టీటీడీ భక్తులకు హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. వేంకటేశ్వరస్వామి దర్శనం, అర్జిత సేవలు, వసతి, శ్రీవాణి ట్రస్ట్ టికెట్లు వంటి అన్ని బుకింగ్‌లను టీటీడీ అధికారిక వెబ్‌సైట్ లేదా అధికారిక యాప్ ద్వారానే బుకింగ్ చేసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు, తెలియని లింకులు, అనధికార వెబ్‌సైట్లను నమ్మొద్దని టీటీడీ అధికారులు సూచించారు. వెబ్‌సైట్ అడ్రస్‌ను ఒకటికి రెండుసార్లు పరిశీలించి మాత్రమే ఆన్‌లైన్ చెల్లింపులు చేయాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద వెబ్‌సైట్లు లేదా లింకులు కనిపిస్తే వెంటనే టీటీడీ అధికారులకు లేదా సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. భక్తులు అప్రమత్తంగా ఉంటేనే ఇలాంటి సైబర్

# వరంగల్‌కు కమ్యూనిటీ రేడియో కోసం పార్లమెంట్‌లో గళమెత్తిన ఎంపీ డా. కడియం కావ్య

- జిల్లాలో ఒక్క కమ్యూనిటీ రేడియో లేదని కేంద్రం వెల్లడి..
- ప్రజా సమాచార వ్యవస్థ బలోపేతానికి చర్యలు కోరిన ఎంపీ



**నేటితరం న్యూఢిల్లీ, జూలై 29**


వరంగల్ జిల్లాలో కమ్యూనిటీ రేడియో కేంద్రం ఏర్పాటు చేయకపోవడాన్ని లోక్‌సభ వేదికగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల సమాచారం మరింత సమర్థవంతంగా చేరాలంటే కమ్యూనిటీ రేడియో వంటి ప్రజా సమాచార వేదికలు అవసరమని ఆమె పేర్కొన్నారు.

లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ లిఖితపూర్వక సమాధానం ఇస్తూ, ప్రస్తుతం వరంగల్ జిల్లాలో ఒక్క కమ్యూనిటీ రేడియో స్టేషన్ కూడా లేదని స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా కమ్యూనిటీ రేడియోలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని అమలు చేస్తున్నప్పటికీ, వరంగల్‌కు ఆ అవకాశం ఇంకా లభించకపోవడం గమనార్హమని వెల్లడైంది.

గత మూడు సంవత్సరాల కాలంలో వరంగల్, పరిసర ప్రాంతాల్లో మొత్తం 17 సమగ్ర సమాచార--ప్రజా అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు కేంద్రం తెలిపింది. యోగా దినోత్సవం, స్వచ్ఛ భారత్ అభియాన్, ఆజాదీ కా అమృత్ మహోత్సవ్, ఓటరు అవగాహన, నషా ముక్త్ భారత్, పోషణ్ మాహ్ వంటి పలు జాతీయ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించినట్లు పేర్కొంది. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, చారిత్రక, విద్యా, సాంస్కృతిక వైభవం కలిగిన వరంగల్ జిల్లాకు కమ్యూనిటీ రేడియో లేకపోవడం నిరాశ కలిగించే విషయమన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు, వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, ఉపాధి వంటి అంశాలపై స్థానిక భాషలో సమాచారం చేరవేయడంలో కమ్యూనిటీ రేడియో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధికి అవసరమైన కేంద్ర సంస్థలు, ప్రజా సమాచార వేదికలు, మౌలిక సదుపాయాల సాధన కోసం పార్లమెంట్‌లో నిరంతరం పోరాడుతానని, వరంగల్ ప్రజల ప్రయోజనాలకు సంబంధించిన ప్రతి అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం జరిగేలా కృషి కొనసాగిస్తానని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం

# స్నేహ బంధాలతోనే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వికసిస్తాయి

- అంతర్జాతీయ స్నేహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బిట్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సలేంద్ర సురేష్




**నేటితరం బ్యూరో, జూలై 29**

స్నేహం అనేది మనుషులను ప్రేమ, విశ్వాసం, పరస్పర గౌరవం అనే విలువలతో ఏకం చేసి సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప బంధమని బిట్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సలేంద్ర సురేష్ అన్నారు. గురువారం అంతర్జాతీయ స్నేహ దినోత్సవం – జూలై 30 సందర్భంగా.. బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్) అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సలేంద్ర సురేష్ ప్రొఫెసర్లకు, లెక్చరర్లకు అధ్యాపకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, విద్యార్థులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సలేంద్ర సురేష్ మాట్లాడుతూ.. స్నేహం అనేది కేవలం ఇద్దరు వ్యక్తుల మధ్య ఏర్పడే బంధం మాత్రమే కాదని, సమాజాన్ని ప్రేమ, విశ్వాసం, పరస్పర గౌరవం, సహకారం అనే విలువలతో ఏకం చేసే గొప్ప శక్తి అని పేర్కొన్నారు. నిజమైన స్నేహితుడు కష్టసుఖాల్లో తోడుగా నిలిచి జీవితానికి ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, స్ఫూర్తిని అందిస్తాడని అన్నారు. నేటి వేగవంతమైన ప్రపంచంలో మానవీయ విలువలు, పరస్పర అవగాహన, సహనం, స్నేహభావం మరింత అవసరమని ఆయన పేర్కొన్నారు. యువత మంచి స్నేహాలను పెంపొందించుకోవడంతో పాటు సమాజానికి ఉపయోగపడే ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. విద్యా సంస్థలు విద్యను అందించడమే కాకుండా మంచి వ్యక్తిత్వాన్ని, సామాజిక బాధ్యతను, స్నేహ పూర్వక భావాలను పెంపొందించే వేదికలుగా నిలవాలని ఆకాంక్షించారు. భిన్న ప్రాంతాలు, భాషలు, సంస్కృతులకు చెందిన వారితో స్నేహ సంబంధాలను బలోపేతం చేయడం ద్వారా జాతీయ సమైక్యతతో పాటు విశ్వ సౌభ్రాతృత్వం మరింత బలపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రేమ, ఆప్యాయత, పరస్పర గౌరవంతో స్నేహ బంధాలను మరింత బలోపేతం చేసుకుంటూ ఆనందమయమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అధ్యాపకులకు, విద్యార్థులకు మరోసారి సలేంద్ర సురేష్ హృదయ పూర్వక అంతర్జాతీయ స్నేహ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జెన్ జీ మహిళలపై కంగనా వ్యాఖ్యలు ఖండనీయం

- బహిరంగ క్షమాపణ చెప్పాలి
- తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ



**నేటితరం బ్యూరో, జూలై 29**

జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టిన జెన్ జీ మహిళలపై బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండనీయమని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు. మహిళలను అవమానించే విధంగా మాట్లాడడం ఒక ప్రజాప్రతినిధికి ఏమాత్రం తగదని ఆమె విమర్శించారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ.. నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలను ఉద్దేశించి అవమానకర పదజాలం ఉపయోగించడం అత్యంత బాధ్యతారాహిత్యమని అన్నారు. తమ హక్కుల కోసం పోరాడుతున్న మహిళలపై పోలీసులు లాఠీచార్జ్ చేసి దాడులకు పాల్పడటం బాధాకరమని, అలాంటి ఘటన తర్వాత కూడా వారిని కించపరిచే వ్యాఖ్యలు చేయడం మరింత విచారకరమని పేర్కొన్నారు. మహిళగా ఉండి మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం సిగ్గుచేటని, ప్రజా ప్రతినిధిగా కంగనా రనౌత్ తన బాధ్యతలను గుర్తుంచుకోవాలని స్వర్ణ సూచించారు. గతంలో రైతు ఉద్యమం సందర్భంగా మహిళలపై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఎయిర్‌పోర్ట్‌లో జరిగిన సంఘటనను గుర్తు చేస్తూ, ప్రజలను అవమానించే ధోరణిని విడనాడాలని ఆమె అన్నారు. పార్లమెంట్ సభ్యురాలిగా ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, మహిళలను లక్ష్యంగా చేసుకుని వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఆమె నిజస్వరూపాన్ని వెల్లడిస్తోందని స్వర్ణ విమర్శించారు. వెంటనే జెన్ జీ మహిళలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో నైతిక బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఎలాంటి వ్యాఖ్యలనైనా తెలంగాణ మహిళా కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఇలాంటి అసభ్య భాషను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఎర్రబెల్లి స్వర్ణ స్పష్టం చేశారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి..

- ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తల వద్ద మందులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలి
- ఆత్మకూరు పీహెచ్‌సీ పరిధిలో టీకా కేంద్రాలను తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో డాక్టర్ ఏ. అప్పయ్య





**నేటితరం బ్యూరో, జూలై 28**

వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణకు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తల వద్ద ప్రాథమిక చికిత్సకు అవసరమైన మందులు, ర్యాపిడ్ డయాగ్నస్టిక్ టెస్ట్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ ఏ. అప్పయ్య సూచించారు.

మంగళవారం ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెంచికల్‌పేట, నీరుకుల్ల, గూడెపాడు ఆరోగ్య ఉపకేంద్రాల్లో నిర్వహించిన టీకా కార్యక్రమాలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో అందుబాటులో ఉన్న మందులు, వ్యాక్సిన్లు, డయాగ్నస్టిక్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు తదితర వైద్య సామగ్రిని తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామీణ స్థాయిలో జలుబు, జ్వరాలు, విరేచనాలు వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున ప్రజలకు వెంటనే వైద్య సేవలు అందేలా అవసరమైన మందులు, పరీక్షా కిట్లు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. అలాగే డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు చేతుల పరిశుభ్రత పాటించడం, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడం, ప్రతి వారం 'డ్రై డే' పాటించడం వంటి అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామ పంచాయతీ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. టీకాల కోసం వచ్చే తల్లులు, గర్భిణీ స్త్రీలకు మాతా-శిశు ఆరోగ్యం, పోషకాహారం, ప్రభుత్వ ఆరోగ్య సేవలు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంలు మాట్లాడుతూ.. డ్యూ లిస్ట్ ప్రకారం పెంచికల్‌పేట, నీరుకుల్ల, గూడెపాడు గ్రామాల్లో మొత్తం 12 మంది చిన్నారులు, గర్భిణీలకు అవసరమైన వివిధ టీకాలు విజయవంతంగా అందజేసినట్లు డీఎంహెచ్‌వోకు వివరించారు. అధికారులు టీకా కార్యక్రమం నిర్వహణ తీరును అభినందిస్తూ, ఇదే సేవా దృక్పథంతో ప్రజారోగ్య పరిరక్షణలో మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. ఆయన వెంట అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# బర్కత్‌పుర శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా విద్యార్థుల అధికార స్వీకార వేడుకలు



**నేటితరం బర్కత్‌పుర, జూలై 29**


హైదరాబాద్ లోని బర్కత్‌పుర శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థుల అధికార స్వీకార వేడుకలు (ఇన్వెస్టిచర్ సెర్మనీ) అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు వివిధ నాయకత్వ బాధ్యతలు అప్పగించారు. తద్వారా వారిలో బాధ్యతా భావం, నైతిక విలువలు మరియు సేవా దృక్పథాన్ని పెంపొందించేందుకు చక్కటి వేదిక కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాచిగూడ ఎస్.ఐ. రాజేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులంతా భవిష్యత్తులో ఉత్తమ నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. నాయకత్వం అనేది కేవలం ఒక పదవి కాదని, అది ఒక గొప్ప బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు ఎల్లప్పుడూ నైతికతతో, నిజాయితీతో నడుచుకుంటే సమాజంలో గొప్ప నాయకులుగా రాణించగలరని ఉద్బోధించారు. ఈ వేడుకల్లో భాగంగా నూతన నాయకత్వ బాధ్యతలు చేపట్టిన విద్యార్థులకు ప్రముఖులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణగూడ ఏజీఎం నూర్ మొహమ్మద్ అలీ, ఆర్ఐ బండి వెంకటేష్, అకాడమిక్ కోఆర్డినేటర్ డి. రాజేంద్ర ప్రసాద్, ప్రిన్సిపాల్ ఆకుల మాధవి దేవి, డీన్ గాయత్రి , సిఇన్‌చార్జ్ వెంకటేష్, ప్రైమరీ ఇన్‌చార్జ్ ఎస్. సబిత, ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జ్ మాలతి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. వీరితో పాటు పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సరైన సినిమా కోసమే రెండేళ్లు గ్యాప్ తీసుకున్నా: వరుణ్ తేజ్



రెండేళ్ల విరామం అనంతరం 'కొరియన్ కనకరాజు'తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు హీరో వరుణ్ తేజ్ . తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన వరుణ్.. సినిమా గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. సరైన చిత్రం కోసమే రెండేళ్లు గ్యాప్ తీసుకున్నట్లు వెల్లడించారు. " ఈ బ్రేక్ నిజంగా కావాలని తీసుకున్నది కాదు. ఎలాంటి పాత్రలు చేయాలనేదానిపై క్లారిటీ తెచ్చుకోవడానికే రెండేళ్లు బ్రేక్ తీసుకున్నా. ఏదో ఒక సినిమా అని చేయడం నాకిష్టం లేదు. కథని బాగా నమ్మితేనే చెయ్యాలనుకుంటున్నా. డైరెక్టర్ మేర్లపాక గాంధీ 'కొరియన్ కనకరాజు' కథ చెప్పినప్పుడు అది చాలా కొత్తగా అనిపించింది. రెండేళ్ల తర్వాత రీఎంట్రీ ఇవ్వడానికి సరైనదనిపించింది. ఇదొక ఇండో - కొరియన్ హారర్ కామెడీ చిత్రం. ఇలాంటి సినిమా ఇండస్ట్రీలో ఇంతకుముందు ఎవరూ ట్రై చేయలేదు. అందుకే ఓకే చెప్పా.ప్రతి కొత్త పాత్ర ఒక సవాలే. కనకరాజు వినోదాన్ని పంచే పాత్ర. నాకు పూర్తి వ్యతిరేకం. అనంతపురం, రాయలసీమ యాసను నేర్చుకోవడం, కొరియన్ భాషలో పెద్ద డైలాగ్స్ చెప్పడం టాస్క్ అనిపించింది. కొరియన్ భాష తెలియకపోవడంతో పదాలను పలకడం, మాట్లాడడం ఇబ్బంది అనిపించింది. ఈ పాత్రకోసం ఫిజికల్‌గా పెద్ద కష్టం లేకపోయినా డ్యాన్స్, లుక్ కోసం కష్టపడ్డాను. డిఫరెంట్ లుక్ కావాలని జుట్టు పెంచా. సినిమాలో ఈ క్యారెక్టర్ బాగా నవ్విస్తుంది. మేము ఎంత ఎంజాయ్ చేసి తీసామో, ప్రేక్షకులు కూడా అంతే ఎంజాయ్ చేస్తారని అనుకుంటున్నా" అని వరుణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక, ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ అలరించనున్నారు. ఈ సినిమా ఆగస్టు 7న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# సిందులేద్దామా.. ఒకటిగా అడుగేద్దామా..



ధనుష్, సాయి పల్లవి, శ్రీలీల ప్రధాన పాత్రల్లో రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'ఓం చాప్టర్ 1: ఉదిరం- ది బ్లడ్ వుడ్'. మమ్ముట్టి కీలక పాత్ర పోషిస్తున్నారు. వుండర్‌బార్ ఫిల్మ్స్ నిర్మిస్తుంది. మంగళవారం ధనుష్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుంచి 'అలాకా లూవా' అనే గీతాన్ని సామాజిక మాధ్యమాల్లో విడుదల చేసింది చిత్రబృందం. 'సిందులేద్దామా.. అందరం ఒక్కటిగా అడుగేద్దామా.. దెబ్బలు తగిలే.. తగిలే.. అరె నిప్పులు మరిగె మరిగె.. ఒక ఉప్పెన ఉరిమె..' అంటూ సాగుతున్న ఈ పాట ఆకట్టుకుంటోంది. సాయి అభ్యంకర్, రామ్ మిరియాల, అరుణ్ ఆలపించిన ఈ గీతానికి చంద్రబోస్ సాహిత్యం అందించారు. ఈ సినిమా అక్టోబరు 16న విడుదల కానుంది.

# రిషబ్ శెట్టికి ఐఎఫ్ఎఫ్ఎం 'లీడర్‌షిప్ ఇన్ సినిమా' అవార్డ్



'కాంతార' చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు కన్నడ నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టి . తాజాగా ఆయనకు అంతర్జాతీయ వేదికపై అరుదైన గౌరవం దక్కింది. ఆస్ట్రేలియాలోని 'ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్' 2026లో 'లీడర్‌షిప్ ఇన్ సినిమా' అవార్డుకు ఆయన ఎంపికయ్యారు. ఆగస్టు 13న మెల్‌బోర్న్‌లో జరిగే వేడుకకు ముఖ్య అతిథిగా హాజరై పురస్కారాన్ని అందుకోనున్నారు.భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే కథలను ప్రపంచానికి చాటిచెప్పినందుకు ఐఎఫ్ఎఫ్ఎం ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ అరుదైన గౌరవం దక్కడం పట్ల రిషబ్ ఆనందం వ్యక్తం చేశారు."ఈ అవార్డుకు ఎంపికకావడం ఎంతో గర్వంగా భావిస్తున్నాను. సంస్కృతి, సంప్రదాయాలను చూపించడానికి నేను ఎప్పుడూ కథలనే మార్గంగా ఎంచుకుంటాను. మన మూలాలకు సంబంధించిన కథలు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులకు చేరడం ఎంతో సంతోషాన్నిస్తోంది. మెల్‌బోర్న్ వేడుకల్లో తోటి సినీ ప్రముఖులు, ప్రేక్షకులతో కలిసి పాల్గొనేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని పేర్కొన్నారు.




# చెప్పిన తేదీకే వస్తుంది

'ఇరుముడి' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు రవితేజ. శివ నిర్వాణ తెరకెక్కించిన ఈ సినిమాని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించిన సంగతి తెలిసిందే. ఇది ఆగస్టులో తెరపైకి రానున్న నేపథ్యంలో.. విడుదల వాయిదా పడే అవకాశమున్నట్లు నెట్టింట ఊహాగానాలు మొదలయ్యాయి. దీంతో ఈ అంశంపై చిత్ర నిర్మాణ సంస్థ స్పష్టత ఇచ్చింది. ఈ సినిమా అనుకున్న సమయానికే ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందని తెలియజేస్తూ.. ఓ కొత్త పోస్టర్‌ని నెట్టింట పంచుకుంది. అందులో రవితేజని బేబీ నక్షత్ర వెనక నుంచి ఆప్యాయంగా హత్తుకుని కనిపించింది. తండ్రీ - కూతుళ్ల అనుబంధాలతో నిండిన యాక్షన్ చిత్రమిది. ప్రస్తుతం నిర్మాణాంతర పనులు ముగింపు దశలో ఉన్నాయి. త్వరలో రెండో పాట విడుదల కానుంది. ఈ చిత్రానికి సంగీతం: జీవీ ప్రకాశ్ కుమార్, ఛాయాగ్రహణం: విష్ణు శర్మ.

# ఒడిలో కూర్చోవాలని బలవంతం చేసేవాడు.. లైంగిక వేధింపులపై నటి



రియాలిటీ షో 'లాకప్ 2' వేదికగా నటి శివాంగి జోషి తన చిన్ననాటి భయానక అనుభవాన్ని పంచుకుని తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. చిన్నతనంలో తన బంధువే తనతో అసభ్యంగా ప్రవర్తించారని తెలిపారు."మావయ్య వరుస అయ్యే వ్యక్తి నన్ను స్కూల్ నుంచి తీసుకువచ్చేవాడు. మా అమ్మ అతడిని ఎంతో నమ్మేది. ఆ నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని అతడు నాతో అసభ్యంగా ప్రవర్తించేవాడు. ఇండస్ట్రీలోకి వెళ్లాలంటే.. డ్రైవింగ్ నేర్చుకోవాలని, ఏవేవో చేయాలని తన ఒడిలో కూర్చోబెట్టుకుని సంబంధం లేని విషయాలు మాట్లాడేవాడు. ఏం జరుగుతోందో, ఆయన ఉద్దేశం ఏమిటో నాకు అర్థం కాలేదు. నా తల్లిదండ్రులు ఇంట్లో లేనప్పుడు లైంగిక వేధింపులకు యత్నించాడు. విషయం తెలిసి అమ్మానాన్న అతడిని ఇంటి నుంచి గెంటేశారు" అని చెబుతూ శివాంగి భావోద్వేగానికి గురయ్యారు.

# కామారెడ్డి జిల్లాలో మహిళకు మోసం నగదు లెక్కిస్తామని చెప్పి 15వేలతో ఉడాయింపు

కామారెడ్డి జిల్లాలోని ఎస్‌బీఐ బ్యాంకులో ఓ మహిళను దొంగలు మోసం చేసి నగదు కాజేశారు. డబ్బులు లెక్కపెడతామని నమ్మించిన దుండగులు, మహిళ వద్ద ఉన్న నోట్ల కట్టలో నుంచి రూ.15 వేలను చాకచక్యంగా మాయం చేశారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాల్వంచ మండలం వాడి గ్రామానికి చెందిన పూజ అనే మహిళ బ్యాంకు పనుల నిమిత్తం కామారెడ్డిలోని ఎస్‌బీఐ శాఖకు వెళ్లింది. బ్యాంకులో నగదు లెక్కపెడుతున్న సమయంలో కొందరు వ్యక్తులు ఆమెను గమనించారు. అనంతరం ఆమె వద్దకు వెళ్లి డబ్బులను సరిగ్గా లెక్కపెడతామని, నోట్లను పరిశీలిస్తామని నమ్మబలికారు. వారి మాటలను నమ్మిన పూజ తన వద్ద ఉన్న నగదును వారికి ఇచ్చింది. ఈ క్రమంలో దుండగులు ఏమాత్రం అనుమానం రాకుండా వ్యవహరించి, నోట్ల కట్టలో నుంచి రూ.15 వేల నగదును తీసేశారు. అనంతరం వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. కొంత సమయం తర్వాత నగదు తక్కువగా ఉన్నట్లు గుర్తించిన బాధితురాలు మోసపోయానని గ్రహించింది. ఆమె ఫిర్యాదు మేరకు బ్యాంకులో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తూ నిందితుల వివరాలను సేకరిస్తున్నారు. బ్యాంకుల్లో నగదు లావాదేవీలు నిర్వహించే సమయంలో అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని బాధితురాలికి పోలీసులు ధైర్యం చెప్పారు.

# 'లెనిన్'లో ఐటెంసాంగ్.. రష్మికతో ప్లాన్ చేశాం, కానీ: తమన్

మూడేళ్ల విరామం తర్వాత 'లెనిన్'తో అఖిల్ ప్రేక్షకులను అలరించారు. ఈ సినిమాలో తమన్ కంపోజ్ చేసిన పాటలకు మంచి ఆదరణ లభించింది. ఈ సినిమాలో ఓ ఐటెం సాంగ్ ప్లాన్ చేశారట. చివరి నిమిషంలో దాన్ని తీసేయాల్సి వచ్చిందని.. తమన్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు."ఈ సినిమాలో ఒక ఐటెం సాంగ్ పెట్టాలని అనుకున్నాం. కంపోజ్ కూడా చేశా. పాట షూటింగ్ ప్రారంభిద్దామనుకునే సమయానికి.. కథకు ఐటెం సాంగ్ సెట్ కాదని భావించారు. దీంతో తొలగించారు. నాకు కోపం వచ్చింది. ఆ బాధలో సినిమాకు సంబంధించిన నాలుగైదు వాట్సప్ గ్రూప్‌ల నుంచి వైదొలిగాను. మంచి రాయలసీమ యాసలో ఉంది పాట. హిట్ అవుతుందనుకున్నా. ఈ సాంగ్ కోసం రష్మిక , పూజా హెగ్డే, కయాదు లోహర్, ప్రీతి ముకుందన్ పేర్లు కూడా పరిశీలించారు. కానీ, ఆ పాట పెడితే సినిమా కథ మారిపోతుంది. నెగెటివ్ రివ్యూలు రాస్తారు. దీంతో చివరి నిమిషంలో తీసేశారు" అని తెలిపారు.





**అప్‌కమింగ్ ప్రాజెక్ట్‌ల గురించి తమన్..**

మెగా 158: 40 శాతం షూటింగ్ పూర్తయింది. సంక్రాంతికి రావొచ్చు. ఇటీవల ఓ వీడియో చూశా. అందులో చిరంజీవి అదిరిపోయారు. దాని గురించి ఆగస్టు 22న మాట్లాడదాం. కచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుంది. ఓజీకి డబుల్ ఉంటుంది.

ఎన్‌బీకే 111: విజువల్స్ మరోస్థాయిలో ఉంటాయి. కొత్త బాలకృష్ణను చూస్తారు. థియేటర్‌లో రచ్చరచ్చే. టైటిల్ చాలా క్రేజీగా ఉంటుంది. డిసెంబర్‌లో రిలీజ్ అవుతుంది.

RNI title code:TGTEL 26/A4521 Edited..Printed published and owned by BOMMA PRAVALLIKA and printed at RK PRINTERS HNo .1-7-210/2 Kamla Nagar khapra ECL opposite bus stop HYD 62 Medchal malkhajgiri Telangana and publisher at North Kamla towers flat No 402 North Kamla Nagar near registration office Kapra ECIL Hyderabad Medchal malkajgiri 500062 Telangana editor BOMMA AMARENDER Call 8074671575, email pravallika netha22101988@gmail.com